వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 27, డిసెంబర్ 2023 16 పేజీలు

# రాజకీయ బంధం కాదు, కుటుంబ బంధం నాది

**కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టాలను తీరుస్తుంది**

**మంత్రి సీతక్క**



8లో..

*కొత్తగూడ ప్రభాతవార్త*

రాజకీయ బంధం కాదు..కుటుంబ బంధం నాది...కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టాలను తీర్చే పార్టీ అని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడ వజ్జ సారయ్య అధ్యక్షతన మంత్రి సీతక్కకు పార్టీ కార్య కర్తలు, అభి మానులు

## ప్రజాపాలన సభను కట్టుదిట్టంగా....

8 పేజీలో...

# నిర్వహించాలి



రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపల్ వార్డులో ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి మహా లక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు పకడ్బందిగా స్వీకరించాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళ వారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లతో కలిసి ప్రజాపాలన గ్రామ, వార్డు సబల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్చలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించ డానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,డిసెంబర్ 28 నుంచి జనవరి6 వరకు పని




2లో..

**భారీ డిస్కౌంట్..**
**రూ.300కోట్లు వసూలు..**

2లో..




# బంపర్ ఆఫర్

*ప్రభాతవార్త, వరంగల్ :*

వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ చాలన్లపై భారీ డిస్కౌంట్ ఆఫర్ ప్రకటించింది. గతంలో ఇచ్చిన దానికన్నా ఎక్కవ రాయితీ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఈ ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభమైంది. జనవరి 10వ తేదీ వరకు చెల్లించేందుకు అవకాశం ఇచ్చింది. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**భారీ డిస్కౌంట్..**

పెండింగ్ చాలన్లను త్వరగా చెల్లించేందుకు వాహనదారులకు రాష్ట్ర పోలీసులు భారీ రాయితీ ప్రకటించారు. ఆర్టీసీ డ్రైవర్లు, తోపుడు బండ్ల వారికి 90శాతం, టూవీలర్లకు 80 శాతం, ఫోర్ వీలర్లు, ఆటోలకు 60 శాతం, లారీలో పాటు హెవీ వెహికిల్స్‌కు 50 శాతం డిస్కౌంట్ ప్రక టించారు. ఆన్‌లైన్‌తో పాటు మీసేవ సెంటర్స్‌లో చలాన్స్ పేమెంట్ చేసే వెసులు బాటు కల్పించింది. దీంతో పెండింగ్ చలాన్ల

- వాహన పెండింగ్ చాలన్లపై మరోసారి రాయితీ
- టూవీలర్లపై 80 శాతం కార్లు ఆటోలకు 60 శాతం
- గతం కంటే ఎక్కువగా రాయితీ
- జనవరి 10వ తేదీ వరకు అవకాశం
- ఆన్‌లైన్, మీసేవా కేంద్రాల ద్వారా చెల్లించే వెసులుబాటు

2లో..

## నేడు సింగరేణి....

# సమరం



- 7వ ధపా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 39773
- పోటీ పడుతున్న 13 కార్మిక సంఘాలు
- 11 ఏరియాలో 84 పోలింగ్ కేంద్రాలు
- నేడు ఫలితాలు సైతం వెల్లడి

వివరాలు 2 లో..

## అక్రమాలకు పాల్పడిన...

# మిల్లర్లపై చర్యలేవి ?



**జిల్లా మంత్రి సీతక్క దృష్టి పెట్టి సొమ్ము రికవరీకి ఆదేశించాలి**



- ఆ రెండు మిల్లులు కలిసి రూ. 15 కోట్ల ఫ్రాడింగ్
- ఇప్పటి వరకు ఫైన్ తో రూ. 25 కోట్లు చెల్లించాలి
- మిల్లర్లపై చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం
- యధేచ్ఛగా మిల్లు నడుపుకుంటున్న అక్రమ మిల్లర్లు
- కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలో నైనా చర్యలు తీసుకునేనా ?

# బంపర్ ఆఫర్

**మొదటి పేజి తరువాయి**

పేరుతో ట్రాఫిక్ పోలీసుల నుంచి ఎదురయ్యే ఇబ్బందుల నుంచి వాహనదారులకు విముక్తి లభించనుంది.

**రూ.300కోట్లు వసూలు..**

2022లో డిస్కౌంట్ ఇచ్చినప్పుడు తెలంగాణ వ్యాప్తంగా రూ.300 కోట్ల చాలన్స్ వసూలయ్యాయి, ద్విచక్ర వాహనాలకు 75 శాతం, మిగతా వాహనాలకు 50 శాతం రాయితీ మాత్రమే ఇచ్చారు. దీంతో వీటిపై అనూహ్య స్పందన లభించి కేవలం 45 రోజుల వ్యవధిలో రూ. 300 కోట్ల వరకు చెల్లించారు. ఆతర్వాత చలాన్ల డబ్బులు సరిగా వసూలు కాలేదు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా రూ.2కోట్లకు పైగా చాలన్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిసింది. దీంతో మరోసారి భారీ రాయితీ ప్రకటించారు. కాగా, ఈ ఏడాది జనవరి నుంచి వరంగల్ కమిషనరేట్ పోలీసులు ద్విచక్ర వాహనాలపై 5,73,436, ఆటోలపై 20,700,కార్లపై 1,15.421, లారీలపై 938, భారీ వాహనాలపై 2,081 వెరసీ మొత్తం 7,14,720 చలాన్లు విధించారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన రాయితీ అవకాశాన్ని వాహనదారులు వినియోగించుకుంటే ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరనుంది.

# నేడు సింగరేణి సమరం

**మొదటి పేజి తరువాయి**

*భూపాలపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త*

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి పరిశ్రమలో ఏడవ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించుటకు కార్మిక మంత్రిత్వ శాఖ ఇందుకు సర్వం ఏర్పాట్లు చేసింది. కేంద్ర కార్మిక శాఖ ఆద్వర్యంలో రహస్య బ్యాలెట్ పద్దతిలో ఈ ఎన్నికలు జరగనున్నాయి. సింగరేణిలోని 39773 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు 09.09.1998లో మొదటి సారి నిర్వహించగా ఆరవ సారి 05.10.2017 నిర్వహించటం జరిగింది. సింగరేణిలోని 11 డివిజన్‌ల పరిధిలో 39773 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించనుండగా ఇందు కోసం కేంద్ర కార్మిక శాఖ గుర్తించిన విధంగా 84 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 7వ సారి జరుగుతున్న ఎన్నికల్లో 13 కార్మిక సఘాలు పోటీ పడుతున్నాయి. సింగరేణి భవన్, కార్పోరేట్ ఏరియాల్లో 04, కొత్తగూడెం ఏరియాలో 06, ఇల్లందు ఏరియాలో 03, మణుగూరు ఏరియాలో 07, రామగుండం.1 ఏరియాలో 11, రామగుండం 2 ఏరియాలో 06, రామగుండం 3 ఏరియాలో 06, భూపాలపల్లి ఏరియాలో 09, మందమర్రి ఏరియాలో 11, శ్రీరాంపూర్ ఏరియాలో 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల పద్దతిలోనే నిర్వహించటం జరుగుతుండగా , పోలింగ్ సిబ్బందిని, పోలీస్ సిబ్బందిని,



కౌంటింగ్ సిబ్బందిని ఆరు జిల్లాల కలెక్టర్ కార్యాలయం వారు ప్రతిపాదించిన రెవిన్యూ, ఇతర శాఖల నుండి నియమించారు. ఇప్పటికే పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి రీజియన్‌ల వారిగి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈనెల 27న ఎన్నికలను నిర్వహించటం కోసం వీలుగా కేంద్ర కార్మిక శాఖకు సంబందించిన అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. తగినంత పోలీస్ సిబ్బంది కూడా కంపనీ వ్యాప్తంగా ఆరు జిల్లాల్లో జరుగుచున్న కార్మిక సంఘాల ఎన్నికలు సాఫీగా జరిగేలా చూసేందుకు సంసిద్ధంగా ఉన్నారు. సింగరేణి యాజమాన్యం అందరికి సమన్వయం చేసుకుంటూ గుర్తింపు ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏరియాల్లో ఏర్పాట్లు పూర్తి చేసింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఎన్నికల్లో ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించోనున్నారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం ఆయా డివిజన్ కేంద్రాల్లో రాత్రి ఫలితాలను వెల్లడించటం కోసం కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి వరకు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి.

**భూపాలపల్లి ఏరియాలో 9 కేంద్రాల్లో ఎన్నికలు**

భూపాలపల్లి ఏరియాలో 9 కేంద్రాల్లో 5410 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కేటికే 1వ గని వద్ద 1వ పోలింగ్ కేంద్రంలో 596, రెండవ పోలింగ్ కేంద్రంలో 671, కేటికే 5వ గని వద్ద పోలింగ్ కేంద్రం 3లో 680, వెల్ఫేర్ ఆఫీస్ కేటికే 5 పోలింగ్ కేంద్రం 4లో 691, ప్రాజెక్టు ఆఫీస్ కేటికే 6 పోలింగ్ కేంద్రంలో 712, కేటికే 8 సైట్ ఆఫీస్ పోలింగ్ కేంద్రం 6లో 582, క్యాంటీన్ కేటికే 8వ పోలింగ్ కేంద్రంలో 7లో 650, మైన్స్ రెస్క్యూస్టేషన్ పోలింగ్ కేంద్రం 8లో 572, కేటికే ఓసీపీ 02 సైట్ ఆఫీస్ పోలింగ్ కేంద్రం 9లో 256 మంది ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. మంగళవారం సాయంత్రం పోలింగ్



సిబ్బందికి బ్యాలెట్ పత్రాలను పంపిణి చేసిన అనంతరం ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.

**ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు...సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు**

భూపాలపల్లి ఏరియాలోని 5410 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోవటం కోసం 9 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది, పోలీసులకు అన్ని ఏర్పాట్లు చేశాం. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ వారిని కోరటం జరిగింది.

# ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంటుంది

*నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రభుత్వ ఉద్యో గులను కడుపులో పెటు ్టకొని చూసు కుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమ వారం నర్సంపేటలో ములుగు నియోజక వర్గం కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన ఆదివాసీ సంక్షేమ సాంస్కృతిక సేవ సంఘం పట్టణ కమిటీ నర్సంపేట ప్రభుత్వ ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర ప్రబుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని నేను మీ ఇంటి ఆడబిడ్డను మీరు నన్ను ఆదరించి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా మంత్రిగా పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారు. ప్రజలు నాపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని నన్ను ఆదరించి ఆశీర్వదించిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి మిమ్ములందరిని కలిసే అవకాశం కల్పించిన ఆదివాసీ సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘానికి ధన్యవాదాలు తెలిపారు

# దొరేపల్లి తరుణ్ మృతి బాధాకరం : ఎమ్మెల్సీ ఎంసీకోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 26:*

హాలియా పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొరేపల్లి వెంకటేశ్వర్లు రెండవ కుమారుడు దొరేపల్లి తరుణ్ సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం తరుణ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట అనుములమండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, జిల్లా మున్సిపాల్ ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్‌రెడ్డి, ముస్లీం మైనార్టీ నాయకులు అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, గుంటుక మధుసూదన్‌రెడ్డి, షేక్ మక్బుల్, జలీల్, చెన్నయ్య, గోపిశెట్టి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై చర్యలేవి

**మొదటి పేజి తరువాయి**

**ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** ప్రభుత్వ సొమ్మును అప్పనంగా అమ్ముకొని కోట్లాది రూపాయలు సొమ్ముచేసుకున్న రైస్ మిల్లర్లపై చర్యలు అగమ్య గోచరంగా మారాయి. కోట్లాది రూపాయలు ఫ్రాడింగ్‌కు పాల్పడినప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా మిల్లర్ల యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఒక్కటి కాదు, రెండు కాదు ఏకంగా రూ. 15 కోట్ల విలువ చేసే సిఎంఆర్ ధాన్యం అమ్ముకొని మిల్లర్ల యజమానులు సొమ్ము చేసుకొని యధేశ్చగా సమాజంలో తిరుగుతున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు వాటికి ఫైన్ తో సహ సుమారు రూ. 25 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. తాము తెలివిగా అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయలు సంపాదించుకున్నామని విర్ర వీగుతున్నారు. జిల్లా కేంద్రంలోని సాయి సహస్ర రైస్ మిల్లు రూ. 8 కోట్ల 87 లక్షల విలువ చేసే (2,861 మెట్రిక్ టన్నులు) బియ్యం అక్రమంగా అమ్ముకున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఫెనాల్టీతో కలిసి సుమారు రూ. 15 కోట్లు బకాయి పేరుకుపోయింది. అలాగే మంగపేట మండలంలోని శ్రీ దుర్గ రైస్ మిల్లు రూ. 5 కోట్ల 90 లక్షల విలువ చేసే ధాన్యం అమ్ముకున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఫెనాల్టీటతో కలిపి సుమారు రూ. 10 కోట్లు విలువ చేసే సిఎం ఆర్ ధాన్యంను సివిల్ సప్లైకి చెల్లించాల్సి ఉంది. ప్రజల సొమ్మును డ్యామేజీ అయ్యాయనే కుంటి సాకులు చెప్పి కాజేసిన ములుగు జిల్లాలోని ఆ రెండు రైస్ మిల్లులపై ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ



సీతక్క దృష్టి పెట్టి ప్రజల సొమ్మును రికవరీ చేయాలని, అక్రమాలకు పాల్పడిన మిల్లు యజ మానులపై చర్యలు తీసుకోవాలని జిల్లాలోని పలువురు కోరుతున్నారు. ములుగు జిల్లాలో మొత్తం సుమారు 34 మిల్లులు ఉండగా, అందులో 5 బాయిల్డ్ మిల్లులు కాగా 29 రా రైస్ మిల్లులు ఉన్నాయి. అయితే జిల్లా వ్యాప్తంగా రెండు మిల్లుల్లో ఈ అక్రమాలు జరిగినట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని సాయి సహస్ర రైస్ మిల్లు, మంగపేట మండలం బోరు నర్సాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ దుర్గ రైస్ మిల్లుల్లో ఈ అక్రమాలు చోటు చేసుకున్నాయి. ములుగు లోని జీవంతరావు పల్లె రోడ్డులో ఉన్న సాయి సహస్ర రైస్ మిల్లు 2019, 2020 సంవత్సరానికి గాను 13,067 మెట్రిక్ టన్నుల ధాన్యం అలాట్ కాగా అట్టి ధాన్యంను కొనుగోలు కేంద్రాల నుండి దిగుమతి చేసుకున్నారు. ఈ ధాన్యం ఆడిస్తే 8,872 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉండగా, అందులో మిల్లు యజమాని 6,010 మెట్రిక్ టన్నుల ప్రభుత్వానికి అందజేశారు. అయితే మిగతా 2,861 మెట్రిక్ టన్నుల బియ్యం బాకీ పడగా, మిల్లు యజమాని అక్రమంగా అమ్ముకున్నారు. మిల్లరు అమ్ముకున్న ధాన్యం విలువ రూ. 8 కోట్ల 87 లక్షలు ఉంటుందని సివిల్ సప్లై అధికారులు అప్పట్లో అంచనా వేశారు. జనవరి 2023 నాటికి దీనికి ఫెనాల్టీ 25 శాతం ఉండగా, అట్టి డబ్బు విలువ రూ. 2 కోట్లు 21 లక్షా 76 వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అప్పటి నుండి ఇప్పటి వరకు సుమారు రూ. 4 కోట్లు అదనంగా ఫైన్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. సాయి సహస్ర రైస్ మిల్లు ప్రస్తుతం సుమారు రూ. 15 కోట్లు బాకీ పడ్డట్లు సివిల్ సప్లై అధికారులు చెబుతున్నారు. సిఎంఆర్ బియ్యం కుంభ కోణం వెలుగులోకి రాగానే స్థానిక సివిల్ సప్లై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారిపై కేసులు నమోదు అయ్యాయి. హైదరాబాద్ నుండి సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు వచ్చి ఆర్.ఆర్ యాక్టు నమోదు చేయడం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేయడం ఆర్. ఆర్. యాక్టు నమోదు చేయడం నోటీసులు ఇవ్వడం వరకు చేసిన అధికారులు ఇప్పటి వరకు మిల్లులపై చర్యలు తీసుకోకపోవడంతో పలు విమర్శలకు తావిస్తుంది. ఈ విషయమంతా సివిల్ సప్లై జీఎం స్థాయి అధికారులకు, సివిల్ సప్లై కమీషనర్ దృష్టికి పోయినప్పటికీ మిల్లులపై చర్యలు తీసుకోవడం వెనుకడుగు వేస్తున్నారు. సివిల్ సప్లై అధికారుల తీరుతో మిల్లర్లు కోట్లాది రూపాయల అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ సొమ్ముకు గండి కొడుతున్నారు. ములుగు జిల్లాలో అక్రమార్కులు చేసే ఈ అవినీతి పనుల కారణంగా సక్రమంగా ఉండే మిల్లర్లు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉంటే మంగపేట మండలంలోని బోరు నర్సాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ దుర్గ రైస్ మిల్లులో సైతం భారీ కుంభ కోణం జరిగి ఇప్పటికీ ఏడాది కాలం గడుస్తున్న అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నారు. ఈ రైస్ మిల్లులో సైతం సుమారు రూ. 5 కోట్ల 90 లక్షల విలువ చేసే ధాన్యం అమ్ముకున్నారు. ఈ ధాన్యం కు సంబంధించి మిల్లు యజమాని ఫైన్ తో సుమారు రూ. 10 కోట్ల వరకు బకాయి పడినట్లు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రెండు మిల్లులపై వెంటనే తగిన చర్యలు తీసుకొని కాజేసిన సొమ్మును రికవరీ చేయాలని, అక్రమాలకు పాల్పడిన మిల్లులను సీజ్ చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఆర్‌టీసీ బస్సు ఢీకొని ఇద్దరు మృతి

**హసన్ పర్తి ప్రభాతవార్త:**
వేములవాడ నుంచి వరంగల్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. హసన్ పర్తి సీఐ తుమ్మ గోపి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(టీఎ 02 జెడ్ 0273) నెంబరు గల వేములవాడ నుంచి వరంగల్‌కు వస్తున్న క్రమంలో హసన్ పర్తి మండల పరిధిలోని బాహు పేట క్రాస్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనం (టీఎస్ 03 40)ను బలంగా ఢీ కొట్టడంతో





బొడ్డు సోమయ్య, బొడ్డు సుదర్శన్ అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను హుటాహుటిన నగరంలోని ఎంజీఎం చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ ఇద్దరు వ్యక్తులు మరణించారని తెలిపారు. మృతులు ఇద్దరిని అందులో బొడ్డు సోమయ్య ధర్మసాగర్, ఎంపీటీసీ శోభ భర్త అని సీఐ తెలిపారు. మృతులిద్దరు బహుబపేటలో దగ్గరి బంధువు అంత్యక్రియలకు వెళ్లి వస్తున్న క్రమంలో ఈ దుర్ఘటన జరిగినట్లు సీఐ గోపి తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# 99 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర సిపిఐ పార్టీది

**నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
దేశ వ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర సిపిఐ దోపిడి లేని సమసమాజ స్థాపన కోసం పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. మంగళవారం భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణం లోని సిపిఐ కాలనీ వద్ద జెండా ఎగురవేసుకొని అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో జెండాఆవిష్కరణ చేసి 99 సంవత్సరాల పార్టీ పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ 99 సంవత్సరాలుగా దేశంలో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ అనేక విజయాలు సాధించి అనేక కార్మిక చట్టాలను తీసుకొచ్చిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దున్నేవాడికే భూమి కావాలని భూమిలేని నిరుపేదలను సమీకరించి భూ పోరాటాలు నిర్వహించి దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన పార్టీ సిపిఐ పార్టీ అని నిలువ నీడలేని పేద ప్రజలకు అండగా నిలిచి ఇళ్ల స్థలాలను సాధించి పక్కా గృహాలు కట్టించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిశకరించే దిశగా పోరాటాలు నిర్వహించేందుకు సిపిఐ సిద్ధంగా




ఉందని ప్రజలు అందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గడ్డం యాకయ్య, మియాపురం గోవర్ధన్, సిపిఐ నాయకులు గడ్డం నాగరాజు, అయితే యాకుబ్, పిట్టల సతీష్, కమ్మల సోములు, బారదబోయిన యాదగిరి పాలక కవిత, మంజుల, అరుణ పద్మ, కుంటి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు



**చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం చెన్నారావుపేటలో సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి పత్తి అనంత రెడ్డి ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేపట్టారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎఐటియుసి జిల్లా నాయకుడు గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ సిపిఐ ఎల్లప్పుడు బడుగు బలహీణ పేదల పక్షాన ఉంటుందన్నారు. ముఖ్యంగా అసంఘటిత కార్మికులకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారం హక్కుల సాధన కోసం ఉద్యమిస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూతురు దామోదర్‌రెడ్డి, కృష్ణయ్య, ముదురు కట్టయ్య, ఎదురబోయిన సాంబయ్య, కుమారస్వామి, అరిగెల రాజు, మల్లయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారికి మాతృవియోగం

**నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవునూరి అంజయ్యకు మంగళవారం మాతృవియోగం జరిగింది. అంజయ్యతల్లి దేవునూరి సోమలక్ష్మి మంగళవారం తెల్లవారు జామున మృతిచెందింది. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని జిల్లా రైస్‌మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేచినేని సంపత్‌రావు, డివిజన్ అధ్యక్షుడు గందం నరేందర్‌లతో పాటు, పలువురు రైస్‌మిల్లర్లు పరామర్శి ంచారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావుతో పాటు పలువురు నాయకులు పరామర్శించారు.

## రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాయిని

**ప్రభాతవార్త-బాలసముద్రం:**



ప్రజా పాలనపై ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు,ఇతర అధికారులతో సమీక్షా సమావేశానికి వస్తున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నాయుడు పెట్రోల్ బంకు వద్ద వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఆల్ ఇండియా ఎస్‌సి డిపార్ట్మెంట్ నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇచ్చేందుకు సిద్ధం అవుతున్న రేవంత్ సర్కార్

**హన్మకొండ,డిసెంబర్ 26 ప్రభాతవార్త :**



రూ.350 కోట్లతో విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ సిద్ధం అవుతున్నది.ఎన్నికల హామీల్లో భాగంగా 18 ఏండ్లు నిండిన అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో సుమారు 1784 కాలేజీలు ఉండగా పేద విద్యార్థినులు సుమారు 5 లక్షల మంది వరకు ఉన్నారు.వీరిలో 2 లక్షల మంది మహానగర పరిధిలో ఉండగా ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న వారు 70 వేల మంది వరకు ఉన్నారు.కేంద్ర సబ్సీడీ పోను ఒక్కో స్కూటీకి 50 వేల రూపాయల చొప్పున 70 వేల స్కూటీలకు రూ.350 కోట్లు ఖర్చు చేయనున్నట్లు సమాచారం.విధివిధానాలు, దరఖాస్తు చేసుకునే వివరాలు త్వరలో విడుదల చేయనున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన గౌడ సంఘం నాయకులు



**చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
చెన్నారావుపేటకు చెందిన గౌడ సంఘం నాయకులు మంగళవారం నర్సంపేట నూతన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు సంఘం అధ్యక్షులు జోరు వీరయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వద్దకు వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గౌడ కులస్తుల సమస్యలు డిమాండ్లను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి దొంతి సంతోష్, గౌరవ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, దొంతి శ్రీనివాస్, గాదెగోని సాంబయ్య, వర్దెల్లి కుమారస్వామి, మాచర్ల ఎల్లగౌడ్, వరికెల రమేష్, రంజిత్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి నాయకుల పరామర్శ



**చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్ నాయనమ్మ పులుచేరు పోచమ్మ(90) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆమె మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, తూటి రమేష్, పెద్దమ్మల రాజేందర్, ముత్యం భద్రయ్య, భూక్య రవి, భూక్య సురేష్, కొత్త కొమురయ్య, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, NAZIA FATIMA, R/o H. No 2-9-847 NGOs Colony, VTC: Waddepalle(Rural), PO: Waddepalli, Sub District: Hanmakonda, District: Warangal, State Telangana, PIN Code: 506370. That my father's name has been wrongly written as Majeed Mohammed in my Passport No. K6423234 and Mohd Majeed in my educational documents of 10th ,12th and marriage certificate the correctly acceptable name of my father is MOHAMMED ABDUL MAJEED and should be considered so for all purposes.
(Ro.No.42019)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగాపాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# వైభవంగా అయ్యప్పస్వామి శోభాయాత్ర..



**కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
కాటారం మండలకేంద్రంలో అయ్యప్ప మాలధారణ స్వాములు అయ్యప్ప స్వామి శోభాయాత్ర కన్నుల పండువగ నిర్వహించారు. స్థానిక శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ మూర్తిని ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వామివారిని స్వాగతం పలుకుతూ స్వామిని దర్శించుకొని వేడుకున్నారు. మాల ధారణ స్వాముల నృత్యాలతో శరణు ఘోషతో కాటారం పురవీధుల్లో ఊరేగింపు చేసి అనంతరం పవిత్ర శైవక్షేత్రం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర క్షేత్రం త్రివేణి సంఘమంలో స్వామి వారికి జలాభిషేకంలో ప్రత్యేక విశేష పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి భాను ప్రసాద్ శర్మ, ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్ గుప్తా, గురుస్వాములు పిచర రామకృష్ణ రావు, బొమ్మ ప్రభాకర్, అయిత వెంకన్న, చీమల రాజు, జక్కు మొగిలి, ముస్కామల్ల సత్యనారాయణ జక్కు రాకేష్, మేకల అశోక్, గద్దె రవీందర్, దండ్రు రాజయ్య, కొట్టె ప్రభాకర్, పసుల మొగిలి తదితరులు మాలాధారణ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మరావుపేటలో ఘనంగా సత్యనారాయణ స్వామి పూజలు



**గణపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం పూజలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ఉమా మహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయ పూజారులు లంక రాజేశ్వర్ రావు శర్మ, వెంకటరమణ శర్మ, కిషన్ శర్మ మంత్ర పఠనం చేయగా అంగరంగ వైభవంగా సత్యనారాయణ స్వామి పూజలు నిర్వహించారు. ఈపూజ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు కులాలకతీతంగా కుటుంబ సమేతంగా వచ్చి సమన్వయం పాటించి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సేవా కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్, టీటీడీ ధర్మ చార్యులు, ఇలపంటి రాఘవేంద్ర రాజు, సేవా కమిటీ సభ్యులు ఆకుల దామోదర్, బెనికి రాజు, గాజ రమేష్, సింగం రాజవీరు, జీడీ శివుడు, కురిమిళ్ల తిరుపతి, గందే శ్రీను, కన్న రాజన్న, మిల్ కాంతారావు, సాంభశివుడు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల కమిటీ అధ్యక్షుడిగా రమేష్



**చిట్యాల, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన ఉయ్యాల రమేష్‌ను నియమించినట్లు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో కమిటీనీ ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ..గ్రామాలలో ప్రతి ఒక్కరి హక్కులను కాపాడడానికి కమిటీ పని చేస్తుందని, ఎవరికైనా అన్యాయం జరిగిన కమిటీ దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కోన్నారు. అనంతరం మండల కమిటీ అధ్యక్షులుగా ఉయ్యాల రమేస్, ప్రధాన కార్యదర్శిగా మొలుగురి రాకేష్, కార్యదర్శిగా శ్రీపతి రమేష్‌లను నియమించారు.

## గిరిజన విద్యార్థి జిల్లా అధ్యక్షునిగా భాస్కర్ నాయక్



**భూపాలపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సేనావత్ శివ నాయక్ ఆదేశాల మేరకు బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా నంగావత్ భాస్కర్ నాయక్‌ను ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు సేనావత్ శివ నాయక్ మంగళవారం ప్రకటనలో పేర్కోన్నారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవేడు తండా గ్రామానికి చెందిన నంగావత్ భాస్కర్ నాయక్ లంబాడిలా సమస్యలపై, విద్యార్థి సమస్యలపై చురుగ్గా పోరాడుతున్నందున భాస్కర్ నాయక్‌కి పదవి అప్పగించినట్లు తెలిపారు. ఈసందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ..తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భవనానిన ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**ప్రభాతవార్త-సుబేదారి:**
ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం హన్మకొండ విజయ టాకీస్ ఎదురుగా గౌరవ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ హాస్పిటల్ పైన పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ మరియు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ముదిరాజ్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక అధ్యక్షులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు రేగూరి మొగిలి ముదిరాజ్, కట్ల శ్రీనివాస్ ముదిరాజ్, అల్లం వేణు, అశోక్, రవీందర్, గోనెల భిక్షపతి, సంబరాజు, రమదేవి, సంగీత, సహదేవ్, ఈశ్వర్, రోజా, శ్రీనివాస్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా వైద్యాధికారి సిహెచ్ మధుసూదన్**



**రేగొండ, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి సిహెచ్ మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలంలోని నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్రాలను స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ హిమబిందుతో కలిసి పరిశీలించారు. మండలకేంద్రంతో పాటు, తిరుమలగిరి, కొడవటంచ, రంగయ్యపల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న సబ్‌సెంటర్ పనులను తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

## సాయిబాబా మందిరంలో ఘనంగా దత్త జయంతి వేడుకలు



**గణపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
మండలకేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు వినయ్ ప్రారంభించారు. దత్త జయంతి వేడుకల్లో ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని కసిరెడ్డి సురేందర్ రెడ్డి రజిత, కసిరెడ్డి వెంకటరమణా రెడ్డి సృజన, పోగొల్ల కరుణాకర్ రెడ్డి స్వప్నలు అయ్యప్ప స్వాములకు, భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రొబెల్ పాఠశాల ఉపాధ్యాయుడు ల్యాదల్ల యాదగిరి, మాదాసు వరుణ్, నిఖిల్, సాయి, సన్నీ, ఒరుగంటి కృష్ణ, పున్నం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పిఏసిఎస్ డైరెక్టర్లు



**గణపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పిఏసిఎస్ డైరెక్టర్లు గుర్రం సురేష్ గౌడ్, రామచం చంద్రయ్య, రామ్‌సింగ్ నాయక్, ఆవుల రాజమ్మ-రాజయ్యలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, మండల ప్రజాప్రతినిధులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# పరశురాం తల్ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-సుబేదారి:

పరశురాం తల్ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం బ్రహ్మణ భవన్లో పరశురామ్ దళ్ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరానికి ప్రాణ ప్రతిష్ట విజయవంతం కావాలని శక్తి చేకూరాలని లక్ష రామనామ జపం యజ్ఞాన్ని నిర్వహించారు. మతాలకు సంబంధం లేకుండా ఎంతోమంది భక్తులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేవదర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగులు జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్, కూడా పాల్గొన్నారు. రాముని పేరు ప్రతి ఒక్కరిలో నారాన రామ శబ్దం ప్రవహిస్తుంది కాబట్టి వందలాది మంది జనులలో రామ శబ్దాన్ని నింపి ఆ ధ్వని అయోధ్య దాకా చేర్చాలని పరుశురామ్ దళ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరుకుంటూ మ అధ్యక్షులు వెంకటరమణ చార్యులు, ఉపాధ్యక్షులు శ్రీ వర్ధన్ చార్యులు, ముఖ్య సలహాదారులు గంగు మణికంఠ శర్మ, అవదాని, కన్వీనర్ మేఘశ్యామ్, కోశాధికారి దత్తు, కార్యదర్శి చందు, సహాయ కార్యదర్శి శ్రీను, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఠాగూర్ ఇటువంటి ఎంతో మందిని కలుపుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రజా పాలనలో భాగంగా అభయాసం గ్యారంటీ అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రభాతవార్త-సుబేదారి:

అభయ హస్తం, గ్యారంటీ స్కీంల దరఖాస్తుల స్వీకరనపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మంగళవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోయే ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు వివిద శాఖల అధికారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 28 డిసెంబర్న నిర్వహించబోయే ప్రజా పాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహలక్ష్మి, చేయూత పథకాల లబ్ది కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపడు తుంది. రాష్ట్రంలోని అర్హులైన నిజమైన లబ్ది దారులకు దశల వారిగా నిర్ణీత కాల వ్యవధిలో సామాజిక భద్రత కార్యక్రమాలు ,సంక్షేమ పథకాలు మరియు ఆరు గ్యారంటీ స్కీంలను నెరవేర్చడం జరుగుతుందని తెలంగాణ ప్రజలకు సామాజిక న్యాయం,ఆర్థిక సాధికారతలను చేకూ ర్చడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు.



# ప్రజా పాలన పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

## -డీఆర్డిఏ పిడి శ్రీనివాసరావు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో స్థానిక ప్రజా వేదికలో మంగళవారం తహసిల్దార్ జగత్ సింగ్ ఎంపీడీవో తూర్పాటి సునీత ఏర్పాటు చేసిన సమావేశములో వారు మాట్లాడుతూ.. దరఖాస్తు స్వీకరించే పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సెక్రెటరీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఐసీడీఎస్ అధికారులు హాజైరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా హాజరైన పీడీ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆరు సంక్షేమ పథకాల్లో భాగంగా ఈనెల 28 నుండి ప్రజా పాలనలో 6 గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, చేయూత పథకం మొదలగునవి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. గ్రూప్ అధికారులుగా తహసిల్దార్ ఎంపీడీఓ ఉంటారని, లబ్దిదారులు ఈనెల 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఈ సందర్భంగా అన్నారు. గ్రామాలలో లబ్ధిదారులు నేరుగా కౌంటర్లను ఏర్పాటు చేసిన కౌంటర్లలో పారాలిచ్చి రసీదు పొందాలని అన్నారు. ఆ పథకం యొక్క పేరు మెన్షన్ చేసిఒ సీ1, సీ2 సంబంధించిన కౌంటర్లో దరఖాస్తులను అధికారులకు ఇవ్వవచ్చని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జత చేయాలని ఇచ్చిన తర్వాత రసీదులను తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి హాజరైనా ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కాడారి రాజు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ ఉద్యోగస్తులు హాజరైయ్యారు.



# సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీఓస్



ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో మంత్రివర్యులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను కలిసి పెద్ద ఎత్తున సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దిలో మరియు సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగులు క్రియాశలకంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ది కొరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భైరి సోమయ్య, అసోసియేషన్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాదికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, కత్తి రమేష్, రాము నాయక్, జిల్లా నేతలు రాజ్యలక్ష్మి, వసాల సింధు రాణి, సరస్వతి, కళ్యాణి శిరీష, సురేష్, సలీం, రాజమౌళి, రాజీవ్, అశోక్, సుష్మ, మమత, మహిళ ఉద్యోగులు పాల్గొని మంత్రులకు అభినందనలు తెలియజేశారు.

# మంత్రి సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



ప్రభాతవార్త-హన్మకొండం

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖను నూతన రెవిన్యూ గెస్ట్ హౌస్లో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.




# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ

ప్రభాతవార్త-బాలసముద్రం:



ప్రజాపాలనపై ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశానికి హాజరైయిన రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పం గుచ్చాలను అందజేశారు.

# త్వరలోనే తెలంగాణకు కొత్త గవర్నర్

ప్రభాతవార్త-బాలసముద్రం:

రాష్ట్రానికి కొత్త గవర్నర్ను కేంద్రం నియమించబోతుంది. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో వ్యూహాత్మక నిర్ణయం కేంద్రం తీసుకొనున్నది. రేవంత్ రెడ్డి సర్కార్ను ఎదుర్కొనేందుకు రిటైర్డ్ ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారిని నియమించే వ్యూహం, పాండిచ్చేరికి బదిలీ కానున్న గవర్నర్ తమిళసై. తూతుకుడి నుంచి ఎంపీగా పోటీ చేయాలని తమిళసై భావిస్తున్నారు. అధిష్టానం వద్దంటే పాండిచ్చేరి గవర్నర్గా తమిళసై కొనసాగునున్నారు. మోదీ, అమిత్ షా, నడ్డా అపాయిట్మెంట్ కోరిన తమిళసై.

# కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి



ప్రభాతవార్త -బాలసముద్రం:

వరంగల్ అదుబ్స్ ఫంక్షన్ హాల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల ను మంత్రి కొండ సురేఖ పంపిణీ చేశారు. 2 కోట్ల 78 లక్షల 38 వేల రూపాయల విలువ చేసే 278 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అమలుపై సమీక్ష సమావేశం



ప్రభాతవార్త-హన్మకొండ:

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధ్యక్షతన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అమలుపై సమీక్ష జరిగింది. ఈ నెల 28వ తారీఖు నుండి జరప తలపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాలలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తమ తమ మండలాలలోని స్థానిక తాసీల్దార్ మరియు మండల పరిషత్ అభివృద్ది అధికారులతో సమన్వయం చేసుకొని ఆశ కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తదలు, వైద్యాధికారులు వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్గటర్ బి సాంబశివరావు, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమా, వాణి శ్రీ, డాక్టర్ హిమబిందు, ఆరోగ్య శ్రీ మేనేజర్ విక్రమ్, మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు క్షీరాభిషేకం

**రైతులకు కాంగ్రెస్ పాలనలో దోపిడి నుండి విముక్తి**

**కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్**



**ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క చిత్రపటాలకు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషాల అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే తరుగు లేకుండా వడ్లను కొనుగోలు చేయడం క్వింటాలకు రూ. 2200 లు ప్రభుత్వం చెల్లించడం, అలాగే సన్న ధాన్యంకు బయటకు అమ్ముకుంటే క్వింటాలుకు రూ. 3 వేలు వరకు కొనుగోలు చేయడం హర్షణీయమని అన్నారు. రైతుల పక్షాన నిలబడి, రైతు సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రికి, సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన పంటకు తరుగు పేరుతో రైతులను మిల్లర్లు దోపిడి చేశారని అలాంటి పరిస్థితి ప్రస్తుతం లేదని వారు పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రైస్ మిల్లులకు తీసుకెళ్లేందుకు లారీల కొరత లేదని, అలాగే గోనె సంచుల కొరత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కూనూర్ అశోక్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ముసినపల్లి కుమార్ గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యాం, నాయకులు వాకిటి రామకృష్ణారెడ్డి, చక్రం రాజు, కర్నే రతన్, బొడుగ బిక్షపతి గౌడ్, జనగాం శ్రీనివాస్, వేముల వేణు, పోతిరెడ్డి రాజు, బోళ్ల కనకయ్య, పోతిరెడ్డి సంజీవ, జక్కుల రవి, మైనాల సారయ్య, గంజి కుమార్, వేల్పుల రాజేష్, బొడ్డు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్‌ల ప్రారంభం ఎప్పుడు..?

**ఆధార్ అప్డేట్ కోసం ఆంధోళన**

**5మండలాలకు ఒక్కటే ఆధార్ సెంటర్**

**జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి**

**మంగపేట డిశంబర్26, ప్రభాతవార్త**
ఏటూర్‌నాగారం సబ్ డివిజన్‌లో పరిధిలో ఆధార్ అప్డేట్ సెంటర్‌లను మూసి వేసిన అధికారులు వాటికి ప్రత్యమ్నాయం చూపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మంగపేట, ఏటూర్‌నాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల్లో ఆధార్ సెంటర్‌లను మూసివేశారు. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే కమలాపురంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఒక ఆధార్ సెంటర్ మాత్రమే నడుస్తుంది. అయితే అధికారులు మాత్రం ఆధార్‌ను అప్డేట్ చేయాలని హడావుడి చేస్తున్నారు. కానీ ఆధార్ సెంటర్‌లను పున ప్రారంభించడంలో చర్యలు తీసుకోవడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆధార్ సెంటర్ నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కన్నా అక్రమంగా అధిక మొత్తంలో డబ్బులు ఎక్కువగా వసూళ్ళు చేస్తున్నారని పిర్యాదులు రావడంతో వాటిని మూసివేశారు. అధిక వసూళ్ళు చేసిన సెంటర్‌లను మూసి వేసిన అధికారులు వాటికి ప్రత్యమ్నాయం చూపించడంలో విఫలమయ్యారు. కమలాపురంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఆధార్ సెంటర్ ఉంది అక్కడ రోజుకు వందలాధి మంది వచ్చి లైన్‌లో నుంచుని వేచి చూస్తున్నారు. అక్కడ పని చేసేవారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రోజుకు 10మందికి మించి కావడం లేదు, దీనితో ఆధార్ కోసం వచ్చిన వాళ్ళు అక్కడే పడిగాపులు కాస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రజల ఇబ్బందులు అధికారులకు కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 5మండలాల ప్రజల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆధార్ సెంటర్లను పున ప్రారంభించాలని ఆవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన చొప్పరి భూమయ్య అనారోగ్యం కారణంగా మంగళవారం మృతి చెందగా మృతుని కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో రూ.10వేలను మంగళవారం అర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, ఎంపి టిసి భూమి రాజేంధర్, వార్డు మెంబర్‌లు దివ్య, గంగాధర్‌లు పాల్గొన్నారు.

## బిజెపి మల్లాపూర్ మండలాధ్యక్షుడిగా గోపిడి శ్రీనివాస్‌రెడ్డి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
బిజెపి మల్లాపూర్ మండలా ధ్యక్షుడిగా గోపిడి శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మొరపు సత్యనారాయణ మంగళవారం నియమక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు పదవి బాద్యతలు అప్పగించిన ఎంపి అరి వ్రింద్‌కు, జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. పార్టీ బలోపేత దిశగా కృషి చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తరించడంలో కృషి చేస్తానని తెలిపారు.

## వైభవంగా దత్త జయంతి వేడుకలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని ఓం శ్రీ సాయి దివ్య మందిర ఆలయంలో 11వ వార్షికోత్సవ జయంతి జాతరను ఆలయ కమిటి నిర్వహకులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మునుగంటి మోహన్‌శర్మ, రవిశర్మల ఆధ్వర్యంలో ఉదయం దేవతా మూర్తులకు అభిషేకం నిర్వహించారు. నిత్యహోమం పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారికి పల్లకి సేవ, పాదసేవను అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అన్నదాతగా గంగుల పండిత్ గోదావరి దంపతులు అందించారు. వారిని ఆలయ కమిటి సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, ఉపసర్పంచ్ నేరేళ్ళ శ్రీధర్, ఆలయ కమిటి చైర్మెన్ బిజ్జారపు నవీన్, సభ్యులు పాలెపు రాజన్న, మకునూరి గంగాధర్, బండి నర్సయ్య, కొడగంటి లింబాద్రి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువజనోత్సవాలను విజయవంతం చేయాలి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఈనెల 29న ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ధర్మపురి రోడ్‌లో నిర్వహిస్తున్న తరుణంలో ఇట్టి ఉత్సవాలను యువ కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బొడ్డు రాజేష్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా యువజన క్రీడల అధికారి డా.కోరుకంటి రవికుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాకు సంబంధించిన కళాకారులు జానపద నృత్యం, జానపద పాటలు, గ్రూప్ పోటీలు, సోలోపోటీలు నిర్వహించడం జరుగుతుదని తెలిపారు. వీటితో పాటు లైఫ్ స్కిల్ కంపొనెంట్ (కథ రచన, పోస్టర్ మేకింగ్, భావ ప్రకటన, ఫోటో గ్రఫి) పోటీలను నిర్వహించి ప్రతి ఆంశంలోని విజేతలను నిర్ణయించి జనవరి 6న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

# ములుగు వార్త

## జపాన్ బ్రౌన్ బెల్ట్ డిప్లోమా సాధించిన ఇబ్రహీంపట్నం విద్యార్థి



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన హర్షవర్ధన్ అంతర్జాతీయ జపాన్ బ్రౌన్ బెల్ట్ డిప్లోమా సాధించినట్లు జగిత్యాల జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. జెకెఎ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 9 మంది విద్యార్థ్థులు జపాన్ బ్రౌన్ బెల్ట్ డిప్లోమా పరీక్షకు ఎంపికయ్యారు. కరాటే విద్యార్థులకు ఈనెల 25న జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వహకులు రాపోలు సుదర్శన్, మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో నిర్వహించగా కరాటే బెల్ట్ పరీక్షలో మండల కేంద్రానికి చెందిన విద్యార్థి ఆర్.హర్షవర్ధన్ ఉత్తీర్ణత సాధించారు. అనంతరం మాస్టర్ రాపోలు సుదర్శన్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ప్రశంసా పత్రాలు, బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీన్‌కుమార్, కరీంనగర్ డివిజనల్ ప్రధాన కరాటే కోచ్ సుంకె రాజు, కరాటే శిక్షకులు వంశీనాయుడు, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ





**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో గూడెం గురుస్వామి పురుషోత్తమాచారి అయ్యప్ప పడిపూజను వేదమంత్రోచ్చరణాల మధ్య మంగళవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న జరిగే ఇట్టి పడిపూజ మహోత్సవంను అయ్యప్ప ఆలయ కమిటి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కోరుట్ల చైర్మెన్ లావణ్య అనిల్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, ప్రజలు, అయ్యప్ప దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ సముద్రంలో షిప్ బోల్తా ..!

**-నీళ్ళల్లో మునిగి ముగ్గురు గల్లంతైన దుర్ఘటన -ములుగు జిల్లా బయ్యక్కపేట యువకుడు ఆచూకీ లేదు -శ్రీకాకుళం యువకుడు, మరొక కెప్టెన్ మృతదేహాలు లభ్యం -తాడ్వాయి మండలం బయ్యక్కపేట యువకుడి కోసం రిస్క్ టీం గాలింపు -ఈ విషయాన్ని జిల్లా కేంద్రానికి సమాచారం తెలిపిన ఇరాన్ దౌత్యవేత్త -జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న యువకుడి తల్లిదండ్రులు**





**మేడారం, ప్రభాతవార్త :**
పొరుగున గల ఇరాన్ దేశంలోని సముద్రంలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. సముద్రంలో ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడింది. ఇందులో ములుగు జిల్లా బయ్యక్కపేట యువకుడు గుర్రం శ్రీమాన్‌తో పాటు శ్రీకాకులం యువకుడు మరొక కెప్టెన్ గల్లంతయ్యారు. ఈ సంఘటన జిల్లా కేంద్రానికి సమాచారం అందించారు. మృతుని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమాచారం అందించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి సమాచారం తెలుసుకున్నారు. సాయంత్రం 5 గంటల వరకు ఆచూకీ లభించకపోవడంతో స్వగ్రామానికి వెళ్లారు. బయ్యక్కపేటలో విలేకర్లతో మాట్లాడుతూ .. తన కుమారుడు ఉద్యోగానికి ధరఖాస్తు చేయగా ఇరాన్‌లోని జైపూర్ సమీపంలో గల రుద్రాక్షపురం కంపెనీలో ఉద్యోగం దొరకడంతో జాయిన్ అయ్యాడు. కంపెనీ ఆదేశాల మేరకు కంపెనీలో పనిచేస్తున్న గుర్రం శ్రీమాన్‌తో పాటు శ్రీకాకుళం యువకుడు, మరొక కెప్టెన్ కువైట్‌కు బయలుదేరారు. షిప్ ఎక్కి సముద్రంలో ప్రయాణిస్తున్న క్రమంలో మధ్యదూరం వెళ్ళాక షిప్ మునిగిపోయింది. తలకిందులు కావడంతో విపరీతంగా వచ్చిన అలల దాటికి షిప్ యధాక్రమంలో తిరిగి పడింది. దీంతో షిప్‌లో ప్రయాణిస్తున్న అందరిలో ప్రయాణికులు అందరూ సురక్షితంగా ఉండగా ముగ్గురు మాత్రమే నీళ్ళల్లో మునిగిపోయారు. గంట సమయం తరువాత షిప్ నడుపుతున్న డ్రైవర్ గమనించి ముగ్గురు తప్పిపోయిన విషయాన్ని తెలుసుకున్నాడు. పోలీసులకు సమాచారం అందించగా రెండు గంటల్లో రిస్క్ టీం అక్కడికి చేరుకుంది. నీళ్ళల్లో దిగి గాలించడంతో శ్రీకాకుళం యువకుడి మృతదేహం లభించింది. కెప్టెన్‌తో పాటు తన కుమారుడి ఆచూకీ లభించలేదని తెలిపారు.

**-శోకసంద్రంలో బయ్యక్కపేట**

---

బయ్యక్కపేట గ్రామస్తుడు సర్పంచ్ గుర్రం రమ, సమ్మిరెడ్డిల కుమారుడు ఆచూకీ లభించకపోవడంతో ఈ విషయం దావనంల గ్రామంలో వ్యాపించింది. గ్రామస్తులందరూ హుటాహుటిన సర్పంచ్ ఇంటికి చేరుకున్నారు. అప్పటికే భార్య, భర్తలు, సోదరి ఇంట్లో ఏడుస్తున్నారు. గుండెలు పగిలేవిధంగా రోధించసాగారు. పొరుగు దేశాల్లో ఉద్యోగం చేసేందుకు వెళ్ళిన తన కుమారుడు షిప్ బోల్తాపడి ఆచూకీ లభించలేదని గ్రామస్తులకు తెలిపారు. ఒక్కగానొక్క కుమారుడు ఉద్యోగం కోసం వెళ్లి కడుపు కోత మిగిల్చాడని రోధించసాగారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు కన్నీటి పర్యంతం అయ్యారు. గ్రామస్తులకు నోట్లో నాలుక వలె మెదిలే సర్పంచ్ దంపతులకు ఆ దేవుడు కొడుకు లేకుండా చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.

**-తన కుమారుడి ఆచూకిని తెలపాలి**

---

పడవలో గల్లంతైన తన కుమారుడి ఆచూకిని తెలపాలని ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఇరాన్ ప్రభుత్వానికి సమాచారం తెలిపినట్లు యువకుడు తల్లిదండ్రులు తెలిపారు. పోలీసులు అదనపు బలగాలను మొహరించి గల్లంతైన కెప్టెన్, గుర్రం శ్రీమాన్ విషయం తెలుసుకుని తమకు వెంటనే తెలియజేయాలని దౌత్యవేత్తకు తెలిపారు. ఆ విషయం తన బాధ్యత అని తప్పకుండా గాలింపు చేపట్టి ఆచూకి కనిపెడతామని, తల్లిదండ్రులు అధైర్యపడవద్దని ఓదార్చినట్లు తెలిపారు.

# ధూమాపానం, మద్యపానంకు దూరంగా ఉండాలి

**-ఏఎస్సై నర్సింహారెడ్డి**




**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**
మండలంలోని దామెర గ్రామంలో ఆదివారం ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాములో ప్రజలకు, యువతకు ఏఎస్ఐ నర్సింహారెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు గంజాయి, దుమాపానం, మద్యపానంకు దూరంగా ఉండాలని, విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికీ అప్పుడు పిల్లలపై నిఘా ఉంచాలని అన్నారు. గ్రామాల్లో మద్యపానం గంజాయి ఇతర చేడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐతో పాటు పోలీస్ కానిస్టేబుల్ బక్కయ్య, కృష్ణమోహన్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# జనగాని రాజయ్య మృతి బాధకారం

**-మండల అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి**



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**
మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులు జనగని రాజయ్య 65 అనారోగ్యంతో మంగళవారం రోజున మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోలి రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి, నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఆయన మృతి బాధాకరమని ఈ సందర్భంగా అన్నారు. మృతుని కుమారుడు ప్రస్తుతం ఆంధ్రప్రభ పత్రిక రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడని విషయము తెలుసుకున్న మండల పత్రిక రిపోర్టర్లు కుటుంబాన్ని ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు.

# శ్రీ దత్త జయంతి మహోత్సవం-అన్నదానం



**హసన్ పర్తి ప్రభాతవార్త:**
చింతగట్టు క్యాంపులోని సుబ్రమణ్య సహిత శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో దత్త జయంతి, మహా అన్నదానం మహోత్సవం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ జై.హైమవతి, వ్యవస్థాపక పూజారి ఆంజనేయ శర్మ, పూజారి హరీష్, సభ్యులు ధనలక్ష్మి, సతీష్, శ్రీలక్ష్మి, భక్తులు గణపతి రెడ్డి, బిక్షపతి, సారయ్య, శ్రీధర్, సురేందర్ రెడ్డి, పరిసర నివాస భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది భక్తులకు అన్నదానం జరిగింది.

# ట్రాక్టర్ బోల్తాతో రైతు మృతి

**ఇనుగుర్తి,డిసెంబర్ 26, ప్రభాతవార్త**
ప్రమాధవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడటంతో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని లాలు తండ గ్రామపంచాయతీ రాము తండాలో మంగళవారం చోటుచేసుకుంది. కేసముద్రం ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... రాము తండాకు చెందిన రైతు బిచ్యానాయక్ (45) తన వ్యవసాయ పోలంలో దున్నుటకుగాను వెళ్తుండగా ప్రమాధవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడటంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతుని బార్య భూక్య సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# సంఘం నిధులు నిర్మాణాలకు వాడద్దు

**చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**
సహకార సంఘంలోని రైతులకు సంబంధించిన నిధులను ఇతర నిర్మాణాలకు వాడద్దంటూ పలువురు నాయకులు, రైతులు పేర్కొన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో చిట్టె రవికి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట రుణమాఫీ కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంఘంలో ఉన్నటువంటి డబ్బులను రైతుల కోసమే వినియోగించుకోవాలని, అలాంటిది సంఘంలోని డబ్బులను ఫంక్షన్‌హాల్ అని గోదాములుగాని ఇతర నిర్మాణాలు చేయకూడదన్నారు. సొంత లబ్ధి కోసం సంఘం నిధులు కొత్త నిర్మాణాలు చేయడం సరికాదన్నారు. ఎలాంటి నిర్మాణాలు, పనులు, కార్యక్రమాలు ఉన్నా సభ్యులచే ఆమోదం పొందాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, సిపిఎం మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, రైతులు జెయేందర్‌రెడ్డి, లక్క విజేందర్ తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో ఐఎన్‌టియుసి గెలిపించాలి

## ఐఎన్‌టియుసిలో చేరికల పరంపర
## గెలిపించాలని ఎంఎల్ఏ గండ్ర సత్తన్న కార్మికులకు పిలుపు

భూపాలపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రేస్ అనుబంధ ఐఎన్‌టియుసిని గెలిపించాలని భూపాలపల్లి నియోజక వర్గ శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణరావు కార్మికులను కోరారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని పలు కార్మిక సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఐఎన్‌టియుసిలో పెద్ద ఎత్తున చేరటం జరిగిందని వెల్లడించారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించాలే కోరికతో అనేకమంది ఈ ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని గెలిపించటం కోసం చేరటం జరిగిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా



ఐఎన్‌టియుసికి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ నేతృ త్వంలో గుర్తింపు హోదాను దక్కించు కుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులకు ఐఎన్‌టియుసి ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని మెనిఫేస్టోలో వివరించటం జరిగిందని అన్నారు. కార్మికులకు పెర్క్స్ పై ఆదాయపు పన్నును యాజమాన్యం ద్వారా చెల్లించు టకు, 250 గజాల చొప్పున కార్మికులకు సొంతింటిని నిర్మించుకోవటం కోసం స్థలం, అంతే కాకుండా ఇల్లు నిర్మాణం కోసం 20 లక్షల రుణం వడ్డీ లేకుండా, నూతన బొగ్గు గనులను చేపట్టి సింగరేణిని ముందుకు తీసుకుపోవటం, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్‌ను కొనసాగించటం, మారుపేర్ల సమస్యను పరిష్కరించటం, మెరుగైన వైద్య సదుపాయం వంటి అనేక డిమాండ్లను ఐఎన్‌టియుసి నెరవేర్చటం జరుగుతుందని అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న 33 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసే విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని ప్రకటించారు. సింగరేణి కార్మి కులకు ఇచ్చిన హామీలను నెరవేర్చటం జరుగు తుందని, కార్మికులకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటా మని అన్నారు. ఈ సమావేశంలో డీసీసీ ప్రసిడెంట్ అయిత ప్రకాష్‌రెడ్డి, అప్పం కిషన్, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్ పసు నూటి రాజేందర్, నాయకులు రత్నం సమ్మిరెడ్డి, మదుకర్‌రెడ్డి, రాములు, బొడ్డు అశోక్, మెతుకుపల్లి సమ్మిరెడ్డి, కేరాజిరెడ్డి, అడిగొప్పుల సమ్మయ్య, గాజ సాంబయ్య, కంకణాల శ్రీనివాసరెడ్డి, కొచ్చేర్ల రవి, చీకటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ బంధం కాదు, కుటుంబ బంధం నాది

మొదటి పేజీ తరువాయి



సీతక్క అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడ వజ్జ సారయ్య అధ్యక్షతన మంత్రి సీతక్కకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు శాలువాలు కప్పి, బొకేలు అందిచి స్వాగంతం పలికారు. అనంతరం అంబేద్కర్, బియ్యాల జనార్ధన్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకున్నారు. కొత్తగూడ, గంగారం మండలాలకు రెండు పంటులు పండించేందుకు పాఖాల రిజర్వాయర్ ద్వారా నీరు అందిస్తామని, అలాగే పందిపంపుల వాగు వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ రెండు మండలాలను కంటికి రెప్పలా కాపాడు కొని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాననీ కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, జెడ్పీటీసీ ఫుల్సం పుష్పలతశ్రీను, పిసిసి నాయకులు చల్లా నారాయణరెడ్డి, సుంకరబోయిన మొగిలి, బిట్ల శ్రీను, వీరనేని వెకటేశ్వర్లు, బాలరాజు, గుమ్మడి సమ్మయ్య, వెలుదండి వేణు, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, ప్రశాంత్, రంజిత్, మల్లెల లక్ష్మణ్, తుడుందెబ్బ నాయకులు ఆగబోయిన రవి, రాజు, ఉద్యోగుల సంఘం నాయకులు వాసం వీరస్వామి, బిక్షం, సాయిలు, సారయ్య, కిషెందర్, రాంచందర్, వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్ అని నమ్ముతాను

## - పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి

పరకాల, డిసెంబర్ 26, ప్రభాతవార్త

పాలనా వ్యవస్థలో తాను నమ్మేది లెజిస్టేటివ్, ఎగ్జిక్యూటివ్‌లనే అని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధుల సహకారం తీసుకొని అధికారులు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మంగళ వారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ప్రజాపాలనపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్ర మాన్ని పరకాల నియోజకవర్గంలో పకడ్బం దీగా నిర్వహించి ప్రజలు లబ్ధిదారులు ఇబ్బం దులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకో వాలని అధికారులకు సూచించారు. ప్రజలకు చేరువగా పాలనను అందించేందుకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలను అందజేసేందుకు తెలగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపడుతున్నదని అన్నారు. గ్రామ వార్డు సభల నిర్వాహణకు షెడ్యూల్ తయారు చేసి ముందుగానే గ్రామవార్డులకు సమాచారం అందించాలని నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీ, వార్డులలో గ్రామ వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించే విధంగా ప్రణాళికతో ముందుకు పోవాలని ఎమ్మెల్యే అధికారులను



ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జనవరి 6 వరకు అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అన్ని గ్రామాల్లో పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రెవిన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాలు, వైద్య, ఆరోగ్యశాఖ, విద్య, విద్యుత్, వ్యవసాయ తదితర శాఖలను సమన్వయం చేసుకొని బృందాలుగా ఏర్పడి గ్రామ సభలలో ప్రజల నుండి దరఖాస్తు స్వీకరించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన కోరారు. ప్రతి గ్రామ పంచాయతీ మున్సిపల్ వార్డులలో దండోరా వేసి ప్రచారం వేయించాలన్నారు. దరఖాస్తులను అందజేసేందుకు గ్రామ సభలకు వచ్చే మహిళల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సభల వద్ద మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొగ మంచే తెరగా మారిందిలే

## ఉదయం 9 దాక చీకట్లో రహదారి

పరకాల- ప్రభాతవార్త

పరకాల పట్టణంలో రహ దారులన్నీ పొగ మంచు తెరల్లో ముసుకు పోయాయి. ఉదయం 9గంటల దాకా మబ్బులా కమ్ము కున్న మంచు పొరలతో రవాణా స్థంబం చింది. లైట్లు వేసు కున్న రహ దారి కనిపించ నంత చిక్కగా రహదారులు మూసుకుపోయాయి. ఉదయాన్నే పనులకు వెళ్లేవారు నానా ఇబ్బందులకు గురయ్యారు. ఉదయాన్నే ఇంటింటికి పాలు సరఫరా చేసే వారు పేపర్స్ వేసే బాయ్స్ ఇబ్బందులను సైతం భరిస్తూ బట్వాడా చేశారు. దినసరి చర్యల్లో భాగంగా విధులకు వెళ్లే వారు కూరగాయాలు తెచ్చుకోవడానికి సైతం అవస్థలు పడాల్సి వచ్చింది. ఎందుకంటే మంచుతెరలతో నిండిపోయిన పర్యావరణం కూరగాయల వ్యాపారులను సైతం అతలాకుతలం అయ్యారు. దీంతో జనాల దినసరి చర్య ఆలస్యంగా ప్రారంభమైంది. ఇటీవల రెండు రోజులుగా పెరుగుతున్న చలితో వృద్దులు, ఆస్తమా వ్యాధి గ్రస్తులు సతమతమవుతున్నారు. పులిలా దాడి చేస్తున్న చలికి తోడుగా జీఎన్-1 కరోనా కూడా జనాలను బయబ్రాంతులకు గురి చేస్తున్నాయని జనం జడుసుకుంటున్నారు. కాగా బీకేర్ ఆఫ్ చలి!

# ప్రజాపాలన సభలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం తేవడంలో అదే సహకారం ప్రభుత్వ అధికారులు సిబ్బంది కొనసాగించాలని మంత్రి కోరారు. ప్రజా పాలన గ్రామ సభ నిర్వహణ సమయంలో ప్రతి దరఖాస్తుదారుని 4 నుంచి 5 నిమిషాలు కేటాయించాలని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభకు మున్సిపల్ వార్డుల్లో నిర్వహించే సభకు వచ్చేదరఖాస్తు ద్వారా ఆయనకి రూపాయి ఖర్చు కాకుండా చూడాలని, జిరాక్స్ వారు కూడా ఎక్కువ మొత్తం వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల మొదలగు పథకాలకు సంబందించిన దరఖాస్తులు స్వీకరించడం జరగుతుందని, ప్రతి గ్రామానికి దరఖాస్తులు ఒకరోజు మందుగానే వస్తాయని, గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని నిరక్షరాస్యులకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు దరఖాస్తు నింపడంలో సహకరించేలా చూడాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ అందించడం జరుగుతుందని, ప్రజాపాలన నిర్వహణపై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని తీసుకోవాల్సి న చర్యలపై, ప్రణాళికలు రూపొందించుకోవాలని, ప్రతి గ్రామ పంచాయితీలో, మున్సిపల్ వార్డులో ప్రజా పాలనసభ ఎప్పుడు నిర్వహిస్తున్నామనేది



ప్రజలకు తెలియచేయాలని, మున్సిపాలీలలో పారిశుద్ధ్య సిబ్బందిచే ప్రచారం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేసే కార్యాచరణ ప్రభుత్వం ప్రారంభి ంచిందని, అర్హులందరికీ పథకాలు వర్తింప చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సమయంలో 6 గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులతో పాటు ప్రజలు తమకు ఉన్న ఇతర సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తే వాటిని పరిశీలించి జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. గ్యారెంటీ పథకాలకు సంబందించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధించడంలో ఉద్యోగులు అధికారులు కీలకపాత్ర పోషిస్తున్నారని, ప్రజా పాలన విజయవంతం అమలు కావాడానికి ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉత్యోగులు పని చేయాలని, క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని, అధికారులు చాలెంజ్గా తీసుకొని పని చేయాలని అన్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో తహసీల్దార్, ఎంపిడివో ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున పర్యటించి ప్రతి రోజు ప్రతి బృందం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు షెడ్యూల్లో గ్రామ సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వివిద జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, శశాంక, జిడబ్ల్యూఎంసి కమీషనర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్లు, పర్మర్ పింకేశ్వర్ లలిత్ కుమార్, శ్రీజా, తదితరులతో పాటు ఎస్పీలు సంగ్రామ్ సింగ్ జి పాటిల్, గౌస్ ఆలం, కిరణ్ కారే తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

## తెలంగాణ కాలనీలో మురుగు కాల్వల సమస్యలు పరిష్కరించండి హామీలను పక్కాగా అమలు చేస్తాం మంత్రి కొండా సురేఖ

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదింటి ఆడపడుకుల పాలిట వరమని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అబ్బున్స్ ఫంక్షన్ హాల్‌లో పలు డివిజన్ల వారీగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్ర మంలో పాల్గొన్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు సుమారు 278 చెక్కులు, 2 కోట్ల 78 లక్షల 38 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లిళ్లకు తాము ఉన్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. గతంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే అప్పు చేసి పెళ్లి చేయాల్సి పరిస్థితి ఉండేదని, ఇపుడు ఆ పరిస్థితి లేదని, ఆడపిల్లల తల్లిదండ్రులతో భరోసాతో మనోధైర్యంతో బతకవచ్చని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు మంత్రిని కావచ్చు కాని వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు శాసన సభ్యులుగా ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీల అమలు కార్యక్రమం వేగంగా ముందుకు పోతున్నామన్నారు. ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన కొనసాగుతుందని, ఈ ఆరు గ్యారంటీల అవసం మైన మీ సమస్యలపై అధికారులు గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారో చాటింపు ద్వారా తెలియజేస్తారని, ఆ గ్రామ సభలో తీసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ పథకాలు అంది స్తామని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ కాలనీలో మురుగు కాలువ సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధి కారులను ఆదేశించారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 42వ డివిజన్‌లోని తెలంగాణ కాలనీని మంత్రి సందర్శించి క్షేత్ర స్థాయిలో మురుగు కాలువ సమస్యను పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి కాలనీ మ్యాప్‌ను పరిశీలించి అధికారులు, కాలనీ వాసు లతో సమస్య గురించి చర్చించారు. కాలనీలో మంజూరు చేసిన బిల్డింగ్ పర్మిషన్‌లను పున: పరిశీలించి సమస్యను పరిష్కరించి పక్షం రోజుల్లో మురుగు కాలువ నిర్మాణ శంకుస్థాపనకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అడిషనల్ డైరెక్టర్ వెంకన్న, పట్టణ ప్రణాళిక ఇంజనీరింగ్, విద్యుత్ సంబంధిత శాఖల అధికారులు, కార్పొరేటర్లు బస్వ రాజు కుమారస్వామి, మరుపల్ల రవి, పోశాల పద్మ, గుండు చందన, పూర్ణచందరన, కావేటి కవిత, చింతాలకు అనిల్, సురేష్ జోసి, గుండేటి నరేందర్, తహసీల్దార్లు ఇక్బాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## క్రిస్టమస్ సందర్భంగా నూతన వస్త్రాలు పంపిణీ

### మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



కుల మతాలు కాదు మానవత్వం ముఖ్యమని, పదవి, అధికారం ఉన్నా లేక పోయినా స్థానిక ప్రజలే ముఖ్యమని కుల, మతాలకు అతీతంగా వారి పండుగలకు సంప్రదా యాలకు విలువనిస్తూ అందరూ తనవాళ్లుగా భావించి వారికి తనవంతు సహాయాన్ని కొన్ని సంవత్సరాలుగా స్నేహశీలి 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్ కొనసాగిస్తున్నారు. వారికి తనవంతు సహాయాన్ని పారిశుధ్య కార్మికులకు, పేదలకు నూతన వస్త్రాలు, కొంత ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపి నిరుపేద క్రైస్తవులకు నూతన వస్త్రాలను అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. తన జీవితం ప్రజాసేవకే అంకితం అని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు నంబి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28నుంచి కేయూలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్

### - కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 26 ప్రభాతవార్త :

ప్రతిష్టాత్మక ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ 82వ సదస్సుకు కేయూ వేదిక అవుతుందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ వెల్లడించారు. ఈనెల 28నుంచి 30వ తేదీ వరకు కేయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న సందర్భంగా విశ్వవిద్యాలయ సనెట్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ భారతదేశంలోనే కాదు దక్షిణ ఆసియాలోని వృత్తిపరమైన చరిత్రకారుల అతిపెద్ద సంస్థ అని వెల్లడించారు. భారత ఉపఖండంలో 35వేల మంది చరిత్రకారులు, చరిత్ర బోధకులు సభ్యులుగా కలిగి ఉన్న సంస్థ నిర్వహించు 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌కు 30సంవత్సరాల తరువాత కాకతీయ విశ్వవిద్యాలయ వేదిక అవుతుందన్నారు. గతంలో 1993లో తెలంగాణ సిద్ధాంత కర్త డాక్టర్ కె.జయశంకర్ వైస్ ఛాన్సలర్‌గా, చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య బొబ్బిలి విభాగ అధిపతిగా ఉన్నప్పుడు నిర్వహించడం జరిగిందని ఆచార్య రమేష్ తెలిపారు. అర్కియలజి, సమకాలిన భారత చరిత్రపై సెషన్‌లు ఉంటాయని, వీటితోపాటు రెండు ప్రత్యేక ఉపన్యాసాలు ఆచార్య ఎస్‌సి మిశ్రా మెమోరియల్ లెక్చర్, సనాతన హ్యూమనిజం అనే అంశాలపై, ఒక సింపోసియం "రీజియన్ అండ్ ఐడియాలజి ఇన్ ఇండియన్ హిస్టరీ" అనే అంశంతో అదేవిధంగా సమాంతర సెషన్‌లు "రీకన్‌స్ట్రక్టింగ్ ఇండియన్ ఎకనామిక్ హిస్టరీ", డెక్కన్ పాస్ట్ అండ్ ప్రజంట్", "డెలైట్ హిస్టరీ", పై జరుగుతాయని, మొత్తం 1030 పరిశోధన పత్రాలు సమర్పించబడుతాయని వెల్లడించారు. ఇండియన్ హిస్టరి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆచార్య సయ్యద్ అలీ నదీం రేజవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జవరహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య ఆదిత్య ముఖర్జీ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని, చరిత్ర జీవిత సాఫల్య పురస్కారం ఆచార్య రామ చంద్ర



గుహకు అందచేస్తామని, ఆయనకు రూ.50వేల నగదు బహుమతి కూడా అందుతుందని, ఉత్తమ పుస్తకానికి ఇచ్చే అవార్డు ఆచార్య కె.ఎం. శ్రీ మాలికి అవార్డుతోపాటు నగదు బహుమతి రూ.50వేలు అందచేస్తామని, వివిధ రకాల చరిత్ర పుస్తకాలలో మరో ఆరు అవార్డులకు అందచేస్తామని, 2022లో చెన్నై మద్రాస్, క్రిస్టియన్ కళాశాలలో చివరి సెషన్‌లో సమర్పించిన 11మంది యువ పరిశోధకుల పరిశోధన పాత్రలకు అవార్డులు, బహుమతులు ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు. 28వ తేదీన వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన జరుగు ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు న్యూఢిల్లీ నెహ్రూ మెమోరియల్ మ్యూజియం, లైబ్రరీ పూర్వపు సంచాలకులు డాక్టర్ మ్రిదుల ముఖర్జీ విచ్చేస్తారని, అతిథులుగా ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ఆదిత్య ముఖర్జీ, కార్యదర్శి ఆచార్య ఎస్ ఎ ఎన్ రేజవి, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్ పాల్గొంటారని, 30వ తేదీన జరుగు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క విచ్చేసానతరని ఆచార్య రమేష్ తెలిపారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్, విశ్రాంత చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్.శ్రీనాథ్ పాల్గొన్నారు.

## దత్తాత్రేయుని ఆలయంలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు

కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో దత్తాత్రేయుని ఆలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసన సభ వ్యవ హరాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధన్వాడ గ్రామంలో వారం రోజులుగా నవరాత్రి ఉత్సవాలు కొన సాగుతున్నాయి. సోమవారం సాయంత్రం స్వామివారి ఊరేగింపును నిర్వహించారు. పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు హుటాహుటిన హైదరాబాద్ వెళ్లారు. అనంతరం మంత్రి సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ శ్రీనుబాబు దంపతులు సైతం ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులు ఆదివాసీల పోడు భూముల జోలికి రావద్దు

### -ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ

### -ములుగు జిల్లా అధ్యక్షుడు కోర గట్ల లక్ష్మణ్ రావు

కన్నాయిగూడెం ప్రభాతవార్త:

ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూముల జోలికి అటవీ శాఖ అధికారులు రావద్దని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోరగట్ల లక్ష్మణరావు సమావేశంలో తెలిపారు. అలాగే కన్నాయిగూడెం మండలం బోరు గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి అటవీ హక్కుల చట్టం 2005 ప్రకారం ఆర్ఓఆర్ఎఫ్ఆర్ పట్టా కలిగి ఉన్నప్పటికీ ఆ భూమిని సాగు



చేసుకుంటున్నప్పటికీ అటవీశాఖ అధికారులు అడ్డుపడడం సరికాదని అన్నారు. అలాగే ఆ భూమిలో గిరి వికాస పథకం ద్వారా ఐటీడీఏ నుండి బోరు వేయించుకొని సాగు చేసుకకుంటున్నాప్పటికీ అటవీ శాఖ అధికారుల బోరు పైపులు పగలగొట్టి అందులో రాళ్లు వేసి ధ్వంసం చేశారని అటవీ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనను తుడెం దెబ్బ సంఘం పక్షాన తీవ్రంగా పరిగణిస్తూ ఖండిస్తున్నామని అన్నారు. అటవీ శాఖ అధికారులు ఆదివాసీలపై దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అటవీశాఖ అధికారులు ఆదివాసీలపై దౌర్జన్యంగా దాడులు చేస్తే తుడెం దెబ్బ సంఘం ఊరుకోదని, ఆదివాసీ సమాజాన్ని కలుపుకొని అడవి శాఖ అధికారులపై పోరాటం చేస్తామని అన్నారు. ఏజెన్సీ పరిధిలోని ఆదివాసీ సమాజం ప్రజలు యువత ఉద్యోగులు మేధావి వర్గం అటవీ శాఖ అధికారులపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. పోడు భూముల సమస్యపై ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ముందు ఉండి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజ నారాయణ, మోహన్ రావు, మల్లయ్య నరేష్, సారయ్య శోభన్, పాయం కోటేష్, తుడుం దెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతల వితరణ కార్యక్రమం

*పాలకుర్తి, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రం శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతలను వితరణ కార్యక్రమం జనవరి 1వ తేదీనుంచి 15వ తేదీ వరకు మండలంలోని ప్రతీ గ్రామంలోని ప్రతీ కుటుంబానికి శ్రీరామ పూజిత అక్షింతలను వితరణ చేయడం జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందాల చందర్ బాబు, ఉమ్మడి వరంగల్ విభాగ్ ప్రచారక్ విఘ్నేష్ జీ తెలియచేశారు. సమావేశంలో నందాల చందర్‌బాబు మాట్లాడుతూ జనవరి 22 సోమవారం శుభదినాన అయోధ్య శ్రీరామ జన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో కింది అంతస్తులోని గర్భగుడిలో శ్రీబాల రాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ గావించబడుతుందన్నారు. ఈ సందర్భంగా అయోధ్యలో అపూర్వమైన ఆనందకరమైన వాతావరణం నెలకొని ఉందని, ఆరోజున మనంకూడా ప్రాణప్రతిష్ఠ శుభముహూర్త సమయానికి ముందే ఉదయం 11గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంట మధ్య మనకు



దగ్గరలోని ఏదైనా దేవాలయంలో చుట్టుపక్కల ఉన్న హిందూ బంధువులతో కలిసి భజన కీర్తనలు నిర్వహించాలని, టెలివిజన్ లేదా డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసుకుని శ్రీ బాలరాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని సామూహికంగా వీక్షిద్దాం అని తెలిపారు. కార్యక్రమంలో ఆలయంలోనే జరపాలని సకల దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ఆలయంలో ఉన్న దేవీ దేవతల భజన, కీర్తన, పూజ, హారతి మొదలైనవి చేయాలన్నారు. తరువాత శ్రీరామ జయ రామ జయజయ రామ అనే విజయ మహామంత్రమును అందరు కలిసి సామూహికంగా 108సార్లు జపించాలన్నారు. వీటితోపాటు హనుమాన్ చాలీసా, సుందరకాండ, రామరక్షాస్తోత్రం వంటివి పారాయణం చేయవచ్చునని, మొత్తం వాతావరణాన్ని సాత్వికంగా, రామమయంగా మార్చాలన్నారు. ప్రాణప్రతిష్ఠ రోజున సాయంత్రం సూర్యాస్తమయం తరువాత దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ఇంటిముందు కనీసం ఐదు దీపాలు వెలిగించాలన్నారు. ఇంటిని విద్యుత్తు దీపాలతో అలంకరించాలన్నారు. విశ్వవ్యాప్తంగా కోట్లాది ఇళ్లలో దీపోత్సవ పండుగ జరగాలన్నారు. జనవరి 22తరువాత అనుకూలమైన సమయంలో కుటుంబ సమేతంగా భగవాన్ శ్రీబాలరాముని, నూతన మందిరంను దర్శించుకునేందుకు అయోధ్యకు రావాల్సిందిగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సభ్యులు ధర్మ జాగరణ సమితి జనగామ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, మండల అధ్యక్షులు చిదురాల కృష్ణమూర్తి, జిల్లా బౌధిక్ ప్రముఖ్ ఎర్రం రమేష్, మత్తాగజం నాగరాజుశర్మ, గంగు నవీన్‌శర్మ, వేల్పుల దేవరాజ్,గజ్జి సంతోష్‌కుమార్, బైకాని నాగరాజు, పసులాది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గెలిస్తే తిరుపతికి వస్తానని మొక్కినా : ఎమ్మెల్యే

*పాలకుర్తి, డిసెంబరు 26 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిస్తే తిరుపతికి వస్తానని మొక్కుకున్నట్లు ఆ మొక్కు తీర్చుకునేందుకు తిరుమల తిరుపతికి దర్శనానికి వెళ్లానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని వేంకటేశ్వరస్వామిని కోరుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధిలో ప్రథమస్థానంలో ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు.

## ఘనంగా భారత కమ్యునిస్టుపార్టీ ఆవిర్భావ వేడుకలు

*దేవరుప్పుల, డిసెంబరు 26 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య అధ్యక్షతన భారత కమ్యునిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతుజిల్లా నాయకులు బిళ్ల తిరుపతిరెడ్డి పాల్గొని కడవెండి, దొడ్డికొమురయ్య స్మారక భవనంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ది యాదగిరిగౌడ్, ఎడ్ల సోమనారాయణ, బెజగం ఎల్లయ్య, యాదగిరి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

*రఘునాథపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

మండలంలోని భాంజీపేట గ్రామానికిచెందిన కల్లుగీత కార్మికుడు మాటూరి రమేష్ ప్రమాదవశాత్తు సోమవారం తాటిచెట్టు మీదినుంచి పడి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య పలువురు నాయకులతో కలిసి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో గైని శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేశ్, బస్వగాని మహేందర్, పగిడిపల్లి రాజు, బాల్నె రాజయ్య, బుర్ర లక్ష్మీనారాయణ, కుర్ర రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవు

*బచ్చన్నపేట, డిసెంబరు 26 ప్రభాతవార్త :*




విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి ప్రశాంత్ అన్నారు. మంగళవారం బచ్చన్నపేట సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రి ఆవరణలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న సబ్‌సెంటర్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతీ ఇంటా కులాయిలను వారంలో ఒకసారైనా శుభ్రం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం వాతావరణం చల్లబడి ఉందని అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ఏఎన్‌ఎంలు ఆశావర్కర్లు క్షేత్రస్థాయిలో జ్వరం, జలుబు ఇతర సమస్యలు వచ్చిన వారిని గుర్తించి ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చేలా చూడాలన్నారు. మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, డాక్టర్ సిద్ది సుదర్శన్‌రెడ్డి, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న లోక్ అదాలత్

*రఘునాథపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని కోర్టులో ఈనెల 30న నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ రఘుపతి తెలిపారు. ఈసందర్భంగా వారు మండలకేంద్రంలో మంగళవారం మాట్లాడుతూ వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకుని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులు పూర్తిగా కొట్టివేస్తారని తెలిపారు. యాక్సిడెంట్, కొట్టుకున్న కేసులు, చీటింగ్‌కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, రాజీపడదడు కేసులు నేషనల్ లోక్ అదాలత్‌లో ఇరువురి సమ్మతితో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. కోర్టుకు హాజరయ్యేవారు ఆధార్‌కాడ్డు తీసుకుని కోర్టులో హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.



# కార్మికుల రక్తంలో నుంచి పుట్టిందే ఎర్రజెండా

**- మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి**

*జనగామ టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

కమ్యునిస్టు సిద్ధాంత ఆయుధంతో ఎనిమిది గంటల పనికోసం కార్మికులు జరిపిన పోరాటంలో కార్మికులు చిందించిన రక్తంలో తడిచిన గుడ్డయే ఎగరేసిన ఎర్రజెండా అని సీపీఐ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు, జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి అన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ 99వ అవతరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం జనగామ జిల్లా సీపీఐ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ శ్రమ జీవుల హక్కుల రక్షణకై విశ్వవ్యాప్తంగా విస్తరించిన కమ్యునిస్టు పార్టీ సిద్ధాంతం మనదేశంలో 1925, డిసెంబరు 26వ తేదీన ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. కమ్యునిస్టు సిద్ధాంతాన్ని సహించలేని పెట్టుబడి



దోపిడిదారులు, నాటి సామ్రాజ్యవాద బ్రిటన్ ప్రభుత్వం, ఇండియాలో కమ్యునిస్టు పార్టీని ఏర్పడకుండా సర్వశక్తుల ప్రయత్నించినప్పటికీ అనేక నిర్బంధాలు, రహస్య జీవితాల ద్వార కష్టాల కడలిలో కమ్యునిస్టు పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందాన్నరు. నాటి నుంచి నేటి వరకు లక్షలాదిమంది శ్రమవీరులు తన రక్త తర్పణచేస్తూ అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటు తమ జీవితాలను త్యాగంచేసిన మహాయోధుల ఆదర్శ బాటలో నడుచుకుంటు భారతదేశంలోని 29రాష్ట్రాలకు విస్తరించిందన్నారు. నేడు విశ్వవ్యాప్తంగా ఉన్న ఏకైక శ్రామికవర్గ రాజకీయ పార్టీ కమ్యునిస్టు పార్టీ మాత్రమేనన్నారు. నేడు రైతు కూలి రాజ్యస్థాపనకోసం భారతదేశంలో ప్రజాస్వామ్యానికి విప్లసాధనకోసం జరుగుతున్న పోరాటంలో కార్మిక కర్షక శ్రమజీవులు అందరూ పెద్దఎత్తున సమీకృతమై తమ రాజ్యంకోసం పోరాటం చేయాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. నేడు దేశంలో మతతత్వ శక్తుల బీజేపీ పాలన నుంచి శతకోటీశ్వరులైన పెట్టుబడిదారుల కార్పోరేట్ శక్తుల ఆధిపత్యం నుంచి దేశాన్ని విముక్తి చేయుటకొరకు భారత రాజ్యాంగం పరిరక్షణ, లౌకికవాద ప్రజాస్వామ్య స్థాపన కొరకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని రాజారెడ్డి తెలిపారు. అందుకొరకు ప్రతీ కమ్యునిస్టు కార్యకర్త ధృఢ సంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ సహాయ కార్యదర్శులు కామ్రేడ్ ఆకుల శ్రీనివాస్, ఆదిసాయన్న, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మంగళంపల్లి జనార్దన్, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, చామకూర యాకూబ్, గుర్రం మధు, మోటె శ్రీశైలం, నీల యాదగిరి, సుదర్శన్, దయా నగేష్, గొలనుకొండ నాగరాజులతోపాటు పార్టీ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




# వేతన వ్యధలు అప్పుల బాధలు

**- పదోన్నతి ఇచ్చారు... జీతాలు మరిచారు - కుటుంబ పోషణ భారంతో ఆత్మహత్యలు - ఐదు నెలల నుండి జీతాలు లేక ఇబ్బంది - స్థానికత ఒక్కదగ్గర ఉద్యోగం మరోదగ్గర - కొత్త ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి**

**ప్రభాతవార్త, వరంగల్ :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పూర్వ వీఆర్ఏల పరిస్థితి ఆందోళనకరంగా వుంది. గతంలో వీఆర్ఏలకు రాష్ట్ర ప్రభుత్వం పదివేల గౌరవ వేతనం అందించేది. వారి కుటుంబ పోషణ, పిల్లల చదువులు, అనారోగ్య ఖర్చులు ఇవన్నీ కలిపి ఏ మూలకు సరిపోవడం లేదని వారు అనేక సంవత్సరాలుగా ఆందోళన చేశారు. గత సంవత్సరంలో సుమారు 80 రోజులు పాటు తమకు పే స్కేలుతో పాటు పదోన్నతి కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడిలు, నిరాహార దీక్షలు చేసి చివరగా అసెంబ్లీ సమావేశాలలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమంలో వేల మంది హైదరాబాద్ నగరానికి తరలి వెళ్లగా తెలుగు తల్లి ఫ్లైవోవర్ పైన పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ పోరాటం ఆనాటి మిలియన్ల మార్చ్‌ను గుర్తు చేసింది. సుమారు పదివేల మంది తెలుగు తల్లి పై ఓవర్‌పై లాటి ఛార్జి తోపులాట ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని ప్రభుత్వానికి సమాచారం ఇవ్వగా అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న మంత్రి కేటిఆర్ వీఆర్‌ఏ రాష్ట్ర ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించారు. ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలపైన పూర్తి స్పష్టతతో ఉందని మీ డిమాండ్లు కావు మా ప్రభుత్వ హామీలు అని సీఎం కేసిఆర్ మీకు హామి ఇచ్చిన ప్రకారం పదోన్నతి కల్పిస్తూ, పే స్కేలు అదే విధంగా వయసు పై బడిన వారి కుటుంబంలో ఉద్యోగాలు ఇస్తామని హామి ఇచ్చారు. నాలుగు సార్లు కేటిఆర్‌తో చర్చలు జరిగాయి. చివరికి మునుగోడు ఎన్నిక సందర్భంగా ఎన్నికల్లో ప్రభుత్వానికి ఇబ్బందని నాటి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సోమేష్‌కుమార్ ప్రభుత్వ ప్రతినిధిగా వీఆర్‌ఏ రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపించి సమ్మెను విరమింప చేశారు. ఆ పోరాటం జరిగి తొమ్మిది నెలల అనంతరం ప్రభుత్వం ఎన్నికలు సమీపించడంతో ముఖ్యమంత్రి జులై 24న వీఆర్ఏలకు పే స్కేలు, పదోన్నతి, వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటన చేస్తూ జీవో నెంబర్ 81 ద్వారా డిగ్రీ, ఆపై చదువులు చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్‌గా ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్లుగా పదవ తరగతి చదివిన వారిని ఆఫీసు సబార్డినేట్లుగా చేస్తూ రాష్ట్రంలోని 20 వేల మంది వీఆర్ఏలలో 16 వేల మందిని క్రమబద్ధీకరించారు. వారం రోజుల్లోనే రెవిన్యూలో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్లు ఈ నియామకాలను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో కేసులు వేశారు. ఇట్టి కేసులు కూడా ప్రభుత్వం విత్ డ్రా కావడం జరిగింది. వీఆర్‌లను క్రమబద్ధీకరణ చేసి ఐదు నెలలు దాటినా ఇబ్బది వరకు వీఆరఏలకు జీతాలు రాలేదు. తెలంగాణలో పండుగలైన బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలలో పిల్లలకు బట్టలు కొనలేదని ప్రస్తుతం వారి చేతిలో చిల్లిగవ్వ లేదని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పూర్వ వీఆర్ఏలు ఆందోళనతో ఉన్నారు. జూనియర్ అసిస్టెంట్లుగా , రికార్డు అసిస్టెంట్లుగా ఆఫీస్ సబార్డినేట్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి ఇప్పటి వరకు ఆయా ప్రభుత్వ కార్యాలయాల నుండి ఐడి కార్డులు కూడా జారీ చేయలేదు. పదోన్నతి పొందిన జూనియర్ అసిస్టెంట్లను, రికార్డు అసిస్టెంట్లను, ఆఫీస్ సబ్ ఆర్డినేట్లను ప్రస్తుతం అధికారులు ఆయా కేటగిరిలలో ఎన్నికల ఉత్తర్వులు జారీ చేసి ఎన్నికల విధులు చేయించుకున్నారు. ప్రస్తుతము రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసినప్పటికి వారి పరిస్థితి ఏమి అనేది రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతంది. ఇప్పటికే వారికి ఐదు నెలల జీతం రాలేదు. వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం సమ్మె కాలంలో మూడు నెలలు జీతాలు లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 80మంది చనిపోయారు. ఇందులో 20మందికి పైగా ఉరివేసుకొని చనిపోయారు. గత కొన్ని రోజుల క్రితం చేస్తున్న పనికి జీతాలు రావడం లేదని కుటుంబ పోషణ భారంగా మారటంతో హన్మకొండ జిల్లా దామెర మండలానికి చెందిన పూర్వ వీఆర్ఏ జూనియర్ అసిస్టెంట్ సతీష్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు పది సంవత్సరాల లోపు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. జనగామ జిల్లాకు చెందిన దేవరాయ సంధ్య జూనియర్ అసిస్టెంట్ కూడా సుదూర ప్రాంతం హైదరాబాద్‌లో పోస్టింగ్ ఇవ్వడం వల్ల చిన్నపిల్లలను వదిలి వెళ్లలేక ఉద్యోగం చేయలేక ఆత్మహత్య చేసుకుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పూర్వ వీఆర్ఏల పరిస్థితి ఆందోళన కరంగా మారింది. రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ ముగిసినప్పటికి తమ బాదలు ఏ అధికారికి చెప్పుకోవాలా తెలియక వారు కుమిలిపోతున్నారు. గతంలో ప్రస్తుతమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీఆర్ఏలకు న్యాయం చేస్తానని పలుమార్లు హామి ఇవ్వడం గమనార్హం.

## ఐదు నెలలుగా జీతాల్లేవ్ కొత్త ప్రభుత్వం స్పందించాలి




గత ప్రభుత్వంలో ఎన్నో సంవత్సరాల సుదీర్ఘ పోరాటాలు చేస్తే 16000 మందికి విద్యార్హత అధారంగా వివిధ శాఖలలో సర్దుబాటు చేశారు. కాని ఐదు నెలలు గడిచినా ఎంప్లాయిస్ ఐడి, జీతాలు లేవు. ఇప్పటికే చాలామంది పూర్వ వీఆర్ఏలు ఆత్మహత్య చేసుకున్నారు. కొత్త ప్రభుత్వం స్పందించి పూర్వ వీఆర్ఏలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

– కర్ణకంటి రాజేష్
పూర్వ వీఆర్ఏ రాష్ట్ర జాయింట్ ఆర్గనైసింగ్ సెక్రటరి, జూనియర్ అసిస్టెంట్
వరంగల్ జిల్లా

## భానుడి కిరణాలకు అడ్డుపడుతున్న పొగమంచు

**- ఉదయం 10గంటలైనా వీడని మంచు తెర**
**- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదాచారులు**
**- రోజురోజుకు తగ్గుతున్న ఉష్ణోగ్రతలు**



**నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

గత నాలుగు రోజులుగా తెల్లవారు జామున నాలుగు గంటల నుండి ఉదయం 10 - 10:30 గంటల వరకు మంచు కురుస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ రకాల వాహనదారులకు పాదాచారులకు రహదారి కనిపించకపోవడంతో ఉదయం వేళ సైతం వాహన లైట్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడి ప్రమాదాలు జరిగే విధంగా మంచు కురుస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క బానుడి కిరణాలకు మంచుపొగ అడ్డుగా మారి ప్రతి చోట చీకటి మయంగా ఉండడం నెలకొంది. ఊటి, కొడైకెనాల్, డిల్లీ లాంటి ప్రాంతాలలో నిత్యం కురిసే మంచు వర్షాన్ని తలపించే విధంగా మంచు కురువడంతో వృద్దులు, చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. నల్లబెల్లి మండలంలో జాతీయ రహదారిపై వెళ్లే భారీతో పాటు మామూలు వాహనాలు సైతం వేగాన్ని తగ్గించి నడపాల్సిన పరిస్థితి నెలకొంది. పొగ మంచు పూర్తిగా కప్పబడి కురువడంతో వాహనాల లైట్లు వేసిన ఫలితం లేకుండా పోయిందని వాహన డ్రైవర్లు పేర్కొంటున్నారు. మూల మలుపుల వద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 రోజుల నుండి రోజు రోజుకు వాతావరణంలోని ఉష్ణోగ్రత్తలు తగ్గిపోవడంతో ప్రజలు చలి, పులి అంటూ బయటికి వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. వివిధ పనులతో పాటు ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు సైతం వారి కర్తవ్యం నిర్వాహణకు వెళ్లాలంటే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొన్ని చోట్ల ఇటీవల పొగ మంచుతో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చూస్తున్నాము. ఏదేమైనప్పటికి ప్రకృతి తల్లి కనుకరించి ఈ పొగ మంచు, మంచు వర్షం నుండి ప్రజలను కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన



**చెన్నారావుపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలపై మండలంలో మంగళవారం ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించారు. మండలంలోని పెద్దకోర్పోలు, తోపనపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్‌గా మహేష్ మెహత వివరించారు. బ్యాంకింగ్ తపాలా వైద్య సేవలు శిశు సంరక్షణ అంగన్వాడీ ఉజ్వల పథకం వ్యవసాయ యాంత్రీకరణ వడ్డీ పథకాలు ఉపయోగం అమలు తీరుపై ముందుగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయా శాఖల బాద్యులు ప్రజలకు ఆధార కల్పించారు. అలాగే ప్రధాని మోదీ చిత్రపటంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాషాషకీర్, మియా ఎంపిటిసి సుకన్య, వెల్నెస్ సెంటర్ వైద్యాధికారిని డాక్టర్ సుధా, అంగన్వాడి సూపర్వైజర్ వసంతతో పాటు వివిధ శాఖల సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు వైద్య సిబ్బంది కరుణ, పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరించాలని మంత్రి సీతక్కకు వినతి



**నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు నర్సంపేట ప్రభుత్వ ఉపాధ్యాయులు కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఈ వినతిపత్రంలో తెలంగాణ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1వ తేది నుండి ఉద్యోగం పొందిన ఉద్యోగి ఉపాధ్యాయులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో కొనసాగుతున్నారు. ఇట్టి పెన్షన్ విధానం అత్యంత లోపబుయిష్టంగా ఉండడమే కాక ఉద్యోగులకు ప్రభుత్వానికి ఇరువురికి భారంగా పరిణమించినది. ఇట్టి విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌యియూ నర్సంపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.శ్యాంప్రసాద్, ఎస్.మల్లయ్య, కోశాధికారి ఎస్.గోపాల రావు, రాష్ట్ర బాద్యులు రవిచంద్ర, ఆవునూరి రవి, శ్రీకాంత్ నాయక్, ఖానాపురం, చెన్నారావుపేట, నల్లబెల్లి, కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల బాధ్యులు, సీపీఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నయ్యకు తలకొరివి పెట్టిన చెల్లెలు

**- కన్నీటి పర్యాంతమైన బంధుమిత్రులు, గ్రామస్తులు**



**నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

అన్నయ్య అనారోగ్య పాలై మృతి చెందడంతో తన చెల్లెలు దహన సంస్కారాలు నిర్వహి ంచిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని మంగళవారం బందుమిత్రులను, గ్రామస్తులను కంటతడిపెట్టించింది. మండల కేంద్రానికి చెందిన వరికోలు ప్రమీళ- సాంబయ్య దంపతులకు ఒక కుమారుడు రాజు కూతురు శైలజ ఉన్నారు. ఈ ఇద్దరు అన్నాచెల్లెళ్లకు చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోవడంతో అన్నయ్య కూలి పని చేసుకొని జీవనం కొనసాగించగా చెల్లెమ్మ అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో పెరిగింది. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా అన్నా చెల్లెల్లు ఒకే దగ్గర ఉంటూ కష్టపడి పనిచేసుకోవడంతో పాటు జీవనం కొనసాగి స్తున్నారు. ఈ నేపథ్యంలో మధ్యానికి మానిసైన అన్నయ్య అనారోగ్యం పాటు అయి సోమవారం రాత్రి మృతిచెందడంతో చెల్లమ్మ అన్ని తానై అన్నయ్యకు శవయాత్రలో కుండపట్టి తలకొరివి పెట్టి దహన సంస్కారం నిర్వహించడం పలువురి గుండెను కదిలిచించింది. ఈ సంఘటన చూసిన బందుమిత్రులు, గ్రామస్తులు కన్నీటి పర్యాంతమయ్యారు. తన అన్నయ్య చనిపోవడంతో తాను దిక్కులేని అనాథగా మారానని రోధనలు మిన్నంటాయి. ఈ సంఘటన చూసిన పలువురు పగవాడికైనా ఇలాంటి పరిస్థితి రాకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.




# స్వామియే శరణం అయ్యప్పా

**శరణుఘోషతో మారుమ్రోగిన పట్టణం**

**వైభవంగా మండల పడిపూజ**

**హాజరైన ఎంఎల్ఏ దంపతులు**

*భూపాలపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త*

స్వామియే శరణం అయ్యప్పా... శరణుఘోషతో భూపాలపల్లి పట్టణం మారుమ్రోగింది. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి ఆలయంలో ప్రతి ఏటా మాదిరిగా డిసెంబర్ 26న నిర్వహించే మండల పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మండల పడిపూజ కార్యక్రమం సందర్భంగా ఆలయంను సర్వాంత సుందరంగా తీర్చిదిద్దగా అయ్యప్పస్వామి మాలధారులు, భక్తులు అధిక సంఖ్యలో తరలి



వచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ బండారి రమేష్‌గురుస్వామి, జనరల్ సెక్రటరీ ఓరం వాసుగురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కుదురుపాక క్రిష్ణమాచార్యులు పడిపూజ కార్యక్రమంను నిర్వహించారు. ఆకుల మహేందర్ దంపతులచే అభిషేక పూజాది కార్యక్రమాలు నిర్వహించగా ఈ పడిపూజ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై పడివెలిగించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కలెక్టర్‌తో మాట్లాడి నిధులను విడుదల చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ దూపదీప నైవేద్యాలకు ఆలయ పూజారుల జీతాలకు భక్తులు తమ వంతు సహకరించాలన్నారు. అనంతరం పడిపూజ కార్యక్రమంకు వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో ఆలయ నూతన కమిటీ అద్యక్షులు లట్ట రాజబాబు, జనరల్ సెక్రటరీ రత్నం శివారెడ్డి, కోశాధికారి కుమారస్వామి, ఆరెల్లి నరేందర్‌గురుస్వామి, బండబాబు గురుస్వామి, భాగవతం వీరస్వామిగురుస్వామి, బోయిన వెంకటస్వామి గురుస్వామి, సురిమిళ్లశ్రీనివాస్ గురుస్వామి, రాజుగురుస్వామి, చల్లూరి ప్రభాకర్‌గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అద్యక్షుడుగా భాస్కర్‌నాయక్

*భూపాలపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త*



బంజారా గిరిజన విద్యార్ధి సమాఖ్య జిల్లా అద్యక్షుడుగా నంగావత్ భాస్కర్‌నాయక్‌ను నియమించారు. ఆ సమాఖ్య రాష్ట్ర అద్యక్షుడు నేనావత్ శివనాయక్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన భాస్కర్ నాయక్ లంబాడిల సమస్యలు, విద్యార్ధి సమస్యలపై చురుకుగా పోరాడుతున్నందున ఈ నియామకం చేసినట్లు తెలిపారు.

## లబ్ధిదారులకు చెక్‌ల పంపిణీ

*భూపాలపల్లిరూరల్, డిసెంబర్26, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం



కళ్యాణలక్ష్మి, షాధీముబారక్ లబ్ధిదారులకు ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు చెక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఆర్‌డీఓ రమాదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, కౌన్సిలర్‌లు చల్లా రేణుక, ముంజాల రవీందర్, కుర్మిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త*

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షులు కట్టా రాంచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి పగడాల అయిలయ్య కోరారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావును కలసి వినతి పత్రం అందజేసిన అనంతరం శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు ప్రతి నెల 1న పెన్షన్ చెల్లించాలని, 5 శాతం ఐఆర్‌ను 15 శాతంకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను మంజూరు చేయాలని కోరారు. ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీంను వెంటనే అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను క్రమబద్దీకరించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరణ చేయాలని, నగదు రహిత వైద్యం అన్ని వైద్యశాలల్లో కల్పించాలని కోరారు. పెన్షన్‌దారులందరికి ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని, ప్రతి జిల్లాలో రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరగా ఎంఎల్ఏ స్పందించి సీఎం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## అంతరాలు లేని సమాజమే ధ్యేయం

**ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం**

*భూపాలపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త*



దేశ సంపద అభివృద్ధి ఫలాలు ప్రజలందరికి చెందాలని, అంతరాలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో అరుణ పతాకంను రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఈ దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందించాలని సుధీర్ఘకాలంగా పోరాటాలు నిర్వహిస్తూ పేదల పక్షాన అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న చరిత్ర సీపీఐకు దక్కుతుందన్నారు. సీపీఐ సమసమాజ స్థాపన కోసం అవాంతరాలు లేని నవ నవ సమాజం నిర్మాణం కోసం సీపీఐ 1925లో పుట్టిందని, దేశవ్యాప్తంగా దున్నేవాడికి భూమి కావాలని భూపోరాటాలు నడిపి పేదలకు లక్షలాది ఎకరాలు భూమి పంచిందని అన్నారు. కుల, మత తత్వానికి, మతోన్మాదంకు వ్యతిరేకంగా శాంతి కోసం దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేసిందని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో నైజాం వెట్టిచాకిరి బానిసత్వం వ్యతిరేకంగా దొరల గడీల నుండి 3 వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచి, 4500 మంది సీపీఐ నాయకులు, కార్యకర్తలు రక్తతర్పణం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్, జిల్లా సమితి నాయకులు మోటపలుకుల రమేష్, నాయకులు కొరిమి సుగుణ, క్యాతరాజు సతీష్, జోసఫ్, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో ఘనంగా పెన్షనర్స్‌డే

*జనగామ టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని సూర్యాపేట రోడ్డులోని ఎన్ఎంఆర్ గార్డెన్స్ లో మంగళవారం టీఎస్‌జీఆర్ఇఏ జనగామ జిల్లా ఆధ్వర్యంలో పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి ఎన్.మహేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షనర్ల ఆర్థిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తానని ఈసందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం అధ్యక్షులు ఎన్.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సంఘ పటిష్ఠతకు, పెన్షనర్ల సమస్యల సాధనకు కృషిచేస్తానని తెలిపారు. అదేవిధంగా తమ్మిశెట్టి మల్లికార్జున్ పెన్షనర్ల సాధన పితామహుడు డీఎస్ నకారా గురించి వివరించారు. సంఘంప్రధాన కార్యదర్శి పి.హరిబాబు మాట్లాడుతూ హెల్త్‌స్కీమ్స్‌ను అమలు చేయాలని, పెన్షనర్లకు బాకీ ఉన్న మూడు డీఆర్‌లను, పీఆర్‌సీని కూడా అమలు చేయాలని, పెన్షనర్ల సమస్యల సాధనకు తనవంతు కృషిచేస్తానని తెలియచేశారు. సమావేశంలో దాదాపు 40మంది పెన్షనర్లకు సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు కె.బాలయ్య, లక్ష్మయ్య, స్థానిక ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ రాజేష్‌చంద్ర, ఏపీజీవీబీ మేనేజర్ హాజరు కాగా, జనగామ మండల అధ్యక్షులు కె.మహబూబ్‌రెడ్డి, కార్యదర్శి కె.జగదీశ్వరచారి, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు బి.శంకరయ్య, నరసింహారెడ్డి, జానిమియా, రామన్న, వి.యాదవరెడ్డి, శోభ, హేమలత, ఉమా, సుచిత్ర, జమున, జనగామ జిల్లా వివిధ మండలాల కార్యవరనగ సభ్యుల సహకారంతో నిర్వహించారు. 300మంది పెన్షనర్లు హాజరయ్యారు.





# కార్మికులను డబ్బులతో ప్రలోభపెట్టలేరు

*భూపాలపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికులను డబ్బులతో ప్రలోభాలకు గురి చేయలేరని, నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతున్న ఏఐటియుసిని ఈ ఎన్నికల్లో ఆదరించి గెలిపించుటకు సిద్దంగా ఉన్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ అధికార కాంగ్రేస్ అనుబంద ఐఎన్‌టియుసి సంఘంకు చెందిన నాయకులు సింగరేణి ఎన్నికల్లో గెలవటం కోసం అడ్డదారులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గనుల వద్ద కార్మికులకు నగదు, మద్యంను పంచుతున్నారని ఈ విషయంలో అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించి నేటి వరకు అమలుచేయకుండా పలు నిభందనలు విధిస్తున్నారని, అటువంటప్పుడు సింగరేణిలో ఆరు గ్యారంటీలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. సింగరేణి పరిశ్రమలో కార్మికుల కోసం నిరంతరం పనిచేస్తున్న ఏఐటియుసిని ఈ ఎన్నికల్లో గెలిపించుటకు కార్మికులు సిద్దంగా ఉన్నారని, ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా సింగరేణి ఎన్నికల్లో ఏఐటియుసి గెలవటం ఖాయమని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజల కోసమే సిపిఐ ప్రస్థానం

మహబూబాబాద్నె్రహుసెంటం ,ప్రభాతవార్త

గత 99ఏళ్లుగా ప్రజల కోసమే సిపిఐ ప్రస్థానం కొనసాగిందని మహబూబాబాద్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి అన్నారు. సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసి కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసారధి మాట్లాడుతూ 99ఏళ్లుగా సిపిఐ ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో,



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ చారిత్రాత్మక పోరాటాన్ని నిర్వహించిందన్నారు. దేశంలో భూపోరాటాలు నిర్వహించి లక్షల ఎకరాలు పేద ప్రజలకు పంచిందన్నారు. పాలకులు సిపిఐ పార్టీపై ఎన్ని నిర్భందాలు పెట్టినా అదరకుండా, బెదరకుండా మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిందన్నారు. ప్రధానమంత్రి, ఉప ప్రధాని పదవిలను సైతం త్యాగం చేసిన గొప్ప పార్టీ సిపిఐ అని కొనియాడారు. మహబూబాబాద్ జిల్లాగా అవతరించడంలో సిపిఐ పాత్ర మరువలేనిదన్నారు. కార్మికులు, కర్షకుల ప్రయోజనాలకై నిరంతరం సిపిఐ పోరాడుతూనె ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారధి, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, కట్లోజు పాండురంగాచారి, తండ సందీప్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, నర్రా శ్రావణ్, మేక వీరన్న, అశోక్, బీమ్, చిరంజీవి, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో జాతీయస్థాయి గోల్డ్‌మెడల్ సాధించిన భరత్‌నాయక్



కురవి,డిసెంబర్26,ప్రభాతవార్త

వరంగల్ డ్రాగన్ స్కూల్ ఆఫ్ జపాన్ కరాటే షోటోకయ్ ఆధ్వర్యంలో థర్డ్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్-2023 జాతీయస్థాయి పోటీలో మండలంలోని రాజోలు శివారు హరిదాస్‌తండా గ్రామపంచాయతీలోని బాలుతండాకు చెందిన భూక్య భరత్‌నాయక్ (స్పారింగ్)జాతీయస్థాయిలో బంగారుపతకం, కరాటేలో కరాటేలో కాంస్య పథకాలు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ భరత్‌ను అభినందించి ఆశీర్వదించారు. ఇంకను మరిన్ని గొప్ప అవార్డులు, రివార్డులు పొందాలని అన్నారు. అదేవిధంగా అతని తల్లితండ్రులు ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత, టిపిసిసి జిల్లా అధికార ప్రతినిధి భూక్య బాలునాయక్, స్వర్ణలత, కరాటే కోచ్ అమీర్‌పాషాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డెస్టినీ ఫౌండేషన్ అధ్యక్షుడు మాలోతు కిషన్ లాల్ రాజ్‌పుత్, రాష్ట్ర నాయకులు బిల్డర్ బాధావత్ రమేష్, వేణుగోపాల్, సిలివేరు అనిల్, బానోతు విష్ణు, సురేష్‌నాయక్, రాంబాబు, మాలోతు వీరన్న, సురేష్, బానోత్ అర్జున్, వీరభద్రం, రామారావు, సామ, మంగిలాల్, శ్రీను, జాన్ వెస్లి రాజ్‌పుత్, సంతోష్‌నాయక్, అజయ్, సౌమ్య, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణమే సిపిఐ లక్ష్యం

కురవి,డిసెంబర్26,ప్రభాతవార్త

అసమానతలు, వివక్షత లేని భారత నిర్మాణమే లక్ష్యంగా సిపిఐ సుదీర్ఘ కాలంగా ఉద్యమాలు కొనసాగిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ మీదుగా గుడిసెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ 1925లో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో సిపిఐ పార్టీ ఆవిర్భవించిందన్నారు. నాటి నుండి దేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని సంపూర్ణ స్వాతంత్ర్యం అనే నినాదాన్ని మొట్టమొదటిగా దేవంలో ఎలుగెత్తి చాటింది సిపిఐ అని, స్వాతంత్ర్యం అనంతరం పలు సంస్థానాల్లో జరిగే నిరంకుశ పరిపాలనపై తిరుగుబాటు చేసి వేలాదిమంది ప్రజలను విముక్తులను చేసిన చరిత్ర సిపిఐ పార్టీదే అన్నారు. సుదీర్ఘకాలంగా కార్మిక, విద్యార్థి, మహిళా, అణగారిన వర్గాల హక్కుల కోసం నిస్వార్థంగా అనేక త్యాగాలు చేసి పేద గొంతుకగా ఉద్యమాలు సాగిస్తున్న సిపిఐ పార్టీని, కమ్యూనిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత



ప్రజలపై ఉందన్నారు. దేశంలో అసమానతలు, వివక్షత లేని భారత నిర్మాణం కోసం సిపిఐ మరిన్ని ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, మధుసూదన్‌రెడ్డి, నరేందర్, అప్పల వెంకన్న, మహేష్,సుజాత, పద్మావతి, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

మరిపెడ,డిసెంబర్26,ప్రభాతవార్త

గత కొంతకాలం నుండి ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తూ జీవనం కొనసాగిస్తున్న రైతులకు పోడుభూముల పట్టాలు ఇవ్వాలని గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ కోరారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్నా యన్నారు. అదేవిధంగా ఎస్సి,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు అర్హులకు సక్రమంగా అందేవిధంగా చూడాలన్నారు. పూర్వకాలం నుండి సాగు చేస్తున్న రైతులకు పోడుభూమి పట్టాలు ఇచ్చి పూర్తిస్థాయిలో హక్కులు కల్పించి రైతుబంధు, రైతుభీమా వర్తింపజేయాలన్నారు.



అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు డి.రామ్మూర్తి, జి.లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల పక్షాన నిలిచేది ఎర్రజెండా

మరిపెడ,డిసెంబర్26,ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజల పక్షాన నిలిచి ఎన్నో విరోచిత పోరాటాలు చేసి హక్కులను సాదింపజేసేదే సిపిఐ పార్టీ అని పార్టీ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధి గృహ ఆవరణం ఎదుట మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ 99వ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భావం నుండి నేటి వరకు 100సంవత్సరాలు కార్మిక, శ్రామిక ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేసిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు ఓ యుద్ద సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్‌రషీద్, పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, వెంకన్న, సిఐటియు నాయకులు నారాయణ, అంజి, శ్రీను, రమేష్, యుగందర్, సైదులు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సాయిమందిరంలోఎమ్మెల్యే దంపతులు

మహబూబాబాద్, డిసెంబర్26, ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సాయిబాబా ఆలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఉమ దంపతులు మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయిబాబా ఆశీస్సులతో నా గెలుపు సుగమం అయిందన్నారు. మీరు చూపిన ప్రేమా అభిమానాలు ఎన్నటికి మరిచిపోనని ఎల్లప్పుడు మీ మద్యలోనే ఉంటూ ప్రజా సేవ చేయడానికి ముందుంటానని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఎమ్మెల్యేను కలసిన 34వ వార్డు నాయకులు



మహబూబాబాద్,డిసెంబర్26,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను క్యాంపు కార్యాలయంలో మంగళవారం 34వ వార్డు నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో ఎం.డి అరుణ్, ఆర్.నర్సింహరావు, బి.వేణుగోపాల్, జె.శ్రీనివాస్, కె.వెంకన్న, బి.కామేశ్వర్‌రావు, ఎస్.శ్రీనివాస్, ఎన్.వెంకటేశ్వర్లు, టి.రవి ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలసి ముదిరాజ్ సంఘం నాయకులు



సీరోలు,డిసెంబర్26,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌ను మండలంలోని మన్నెగూడెం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రామనబోయిన వీరబాబు, సభ్యుడు పాశబోయిన రమేష్, ఇతర సంఘం సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌సంఘం అభివృద్ధికి సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు.

## హైలెవల్ బ్రిడ్జినిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

గార్ల, డిసెంబర్26 ప్రభాతవార్త:



మండల పరిధి రాంపురం సమీపంలోని పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మండల వైస్‌ఎంపిపి, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాంపురం పంచాయితీ సర్పంచ్ గుగులోత్ తారాబాయిలతో కలిసి కొత్తగూడ మండల పర్యటనకు వచ్చిన పంచాయితీరాజ్ శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్కను కలుసుకొని బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించాలని వినతిపత్రం అందించారు. ఎన్నో యేండ్ల తరబడి నుండి రాంపురం, మద్దివంచ పంచాయితీ పరిధి గ్రామాల గిరిజన, గిరిజనేతర ప్రజలకు మండలానికి సరియైన రహదారి మార్గం లేదన్నారు. నిర్మించిన చెక్‌డ్యాం వర్షాకాలంలో చెక్‌డ్యాం మీదుగా పాఖాలయేటి వరదప్రవాహంతో రాకపోకలు నిలిచిపోయి అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్యం అందడానికి మండల, పట్టణాలకు వెళ్ళాడానికి సక్రమమైన దారిలేక సమయానికి వైద్యం అందక ఎన్నో ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని, చెక్‌డ్యాం మీదుగా రాకపోకలతో వరదనీటిలో చిక్కుకొని అదృష్టవశాత్తు ప్రాణాపాయం నుండి బయటపడిన, కొట్టుకపోయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. గతప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం కోసం అంచనాలు వేసి శంఖుస్థాపనలతో ముగించారని, నూతన కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలోనైనా బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టి మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయకార్యదర్శి రాగంరమేష్, దార్ల నాగేష్, మాగం లోకేష్, కట్టెబోయిన పిచ్చయ్య, తదితరులున్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంపై అవగాహన

పెద్దవంగర,డిసెంబర్26,ప్రభాతవార్త

పెద్దవంగర మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ సయ్యద్ ఖుర్షీద్ సమక్షంలో ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి ప్రజాపాలన కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులకు, అధికారులకు మంగళవారం అవగాహన కార్యసమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ఈనెల 28.12.2023 నుండి 06.01.2024వరకు ఉంటుందన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో



షెడ్యుల్ ప్రకారం ప్రజాపాలన గ్రామసభలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామసభలో ప్రజలు మహాలక్ష్మి, రైతుభరసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చూయూత, ఇతర పథకాలు, ఇతర ధరఖాస్తులు ఇవ్వొచ్చన్నారు. ఈ గ్రామసభలో 100కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయబడుతుందని ప్రతి గ్రామంలోని కుటుబి కులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందుకు అధికారులు సహకరించాలన్నారు. ఎంపిఓ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లస్కర్, మిషన్ భగీరథ ఏఈ యాకుబ్‌పాషా, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, జగదీష్‌గౌడ్, తాజుద్దీన్, మురళి, రవి, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై భారం మోపుతున్న ప్రభుత్వాలు

బచ్చన్నపేట, డిసెంబరు 26 ప్రభాతవార్త :



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారం మోపుతూ పేదల బతుకులను చిన్నాభిన్నం చేస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి మంగళంపల్లి జనార్ధన్ అన్నారు. మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంతోపాటు కొడ్వటూరు, ఆలీంపూర్, నాగిరెడ్డిపల్లి, పోచన్నపేట గ్రామాల్లో జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి పదిలక్షల ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంచిన చరిత్ర సీపీఐదే అన్నారు. నేడు గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రనజాసమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బంటు పాండు, నాయకులు శాంతయ్య, సుద్దాల యాదగిరి, ప్రతాప్‌రెడ్డి, మల్లం రమేష్, బండి కమలమ్మ పాల్గొన్నారు.



## శ్రామిక, పేదలపక్షాన పోరాటం చేసిన పార్టీ సీపీఐ

రఘునాథపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త :

దోపిడి నుంచి శ్రామికవర్గం విముక్తికొరకు సోషలిస్టు మహా విప్లవ ప్రభావంతో 1925, డిసెంబరు 26న కాన్పూర్‌నగరంలో సీపీఐ పార్టీ ఆవిర్భవించిందని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, మండల ప్రధాన కార్యదర్శి కావటి యాదగిరి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూ రైతులు, బడుగు, బలహీనవర్గాలు, మహిళలు, కార్మికులు పేద మధ్యతరగతి ప్రజలకొరకు పోరాటాలు చేసిన చరిత్ర సిపీఐ పార్టీదన్నారు. దున్నేవాడిదే భూమి అన్న నినాదంతో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి పదిలక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘనత కూడా సీపీఐ పార్టీకే దక్కుతుందన్నారు. నేడు దేశంలో పెట్టుబడి దారి విధానం ఎంత ప్రమాదకరంగా ఉందో దేశ ప్రజల బతుకులు ఎలా ఉన్నాయో భారతదేశ ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. భవిష్యత్‌లో మార్క్సిజం వైపు ప్రజలు మళ్లే రోజులు ఎంతోదూరంలో లేవని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల నాయకులు బిర్రు నాగేష్, అంజయ్య, లక్ష్మయ్య, లచ్చయ్య, ఎల్లయ్య, ఎల్లమ్మ, తుడి రేసుబాబు, కావటి కీర్తిక, లింగయ్య, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

లింగాలఘణపురం, డిసెంబరు 26 ప్రభాతవార్త :



మండలకేంద్రంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి రావుల సదానంద్ ఆధ్వర్యంలో సీపీఐ 99ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వెట్టిచాకిరి దొరల దౌర్జన్యానికి వ్యతిరేకంగా భూమికోసం భుకినతకోసం సామాజిక న్యాయంకోసం పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్నెన్నో సమరాలు చేసిన పార్టీ సీపీఐ చరిత్రదన్నారు. రైతు వ్యవసాయ కార్మిక అసంఘటిత రంగ కార్మికుల చేతివృత్తిదారులు, మహిళ యువజన విద్యార్థి మొదలైన ప్రనజాసంఘాల నిర్మాణం చేసి వారి హక్కుల సాధనకోసం అంకిత భావంతో పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో పేరబోయిన వీరస్వామి, బర్ల అంజయ్య, ఎడ్ల వెంకటేశ్, మాచర్ల కుమార్, మొట్టిక యాదగిరి, బుడిగె పరంధాం, కాసర్ల శ్రీను, బర్ల రామచందర్, డి.అంజయ్య, గొరిగె ఐలయ్య, మొట్టిక శ్రీను, డి.రామచంద్రయ్య పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నెల్లుట్ల తదితర గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## వేంకటేశ్వరస్వామికి బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మారాధన పూజ

చిల్పూర్, డిసెంబరు 26 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం రోజున అత్యంత వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మారాధన పూజను నిర్వహించగా భక్తులు కన్నుల పండువగా తిలకించారు. ఈ పూజా కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ఈనెల 29న శుక్రవారం ఉదయం 10.30గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో హుండీలను లెక్కించడం జరుగుతుందని, ఆసక్తిగల భక్తులు హుండీ లెక్కింపులో పాల్గొని స్వామివారికి సేవ అందించగలరని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారుల రంగమాచార్యులు, కృష్ణమాచార్యులు, రమేష్, వీరన్న, విశాల్, రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## పద్మశాలి సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

తొర్రూరు,డిసెంబర్ 26,ప్రభాతవార్త,



తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీనీ అశిలభారత పద్మశాలి సంఘం (పరిశ్రమలు వ్యాపార విభాగం) ఉపాధ్యక్షులు అనుమాండ్ల వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించారు.జిల్లా గౌరవ అధ్యక్షులుగా బొమ్మ వెంకటేశ్వర్లు, అధ్యక్షులు వన్నాల సాగర్,ప్రధాన కార్యదర్శి చెల్లమల్ల కిరణ్, కోశాధికారి నక్క రవికుమార్,గౌరవ సలహాదారులుగా ముల్ల కృష్ణమూర్తి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు,కోమాకుల రాజేశ్వర్‌లు నియమితులయ్యారు.నియమితులైన నూతన కార్యవర్గం ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి అహర్నిశలు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలకు గుర్తింపుకార్డులు అందించాలి

పాలకుర్తి, డిసెంబరు 26 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న పద్మశాలీలకు వెంటనే గుర్తింపు కార్డులు అందచేయాలని బైరుభార్గవ్ కోరారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 50సంవత్సరాలు నిండి అర్హులైన పద్మశాలీ కుటుంబాలకు గుర్తింపు కార్డులు జారీ చేయకుండా జాప్యం చేయడంతో నానా ఇబ్బందులకు గురయ్యామని, ఇప్పటికైనా అర్హులైన పద్మశాలీ కుటుంబాలకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని పద్మశాలి మండల శాఖ తరుపున, మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి భార్గవ్ సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.



## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం

పాలకుర్తి, డిసెంబరు 26 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు కీ.శే.రాపాక సత్యం ఆర్‌ఎస్ మాతృమూర్తి రాపాక జయలక్ష్మీ మరణించగా వారి కుటుంబాన్ని రాపాక నాగరాజు సహకారంతో పరామర్శించారు. ఈసందర్భంగా 25కేజీల బియ్యం, 15లీటర్ల ఆయిల్, కూరగాయలు అందించడం జరిగిందని తెలిపారు. ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, కుమార్, రాపాక శ్రీహరి పాల్గొన్నారు.

# గ్రామాలను కప్పేసిన మంచు దుప్పటి

**గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

ఈ సంవత్సరం సీతాకాలం ఆరంభంలోనే పొగ మంచు కమ్మేస్తోంది. ఇప్పటికే గత కొన్ని రోజులుగా చలి పులి విజృంభించి జనాలను గజగజ వణికిస్తోంది. తెల్లవారగానే రోడ్లపైకి రావాలంటే సాహసించలేకపోతున్నారు. ప్రధానంగా మార్నింగ్ వాకర్స్‌కు ఈ వాతావరణం కొంత ఇబ్బందికరంగానే మారింది. దీనికితోడు పొగమంచు కమ్ముకోవడం కూడా ప్రారంభమైంది. సాధారణంగా ప్రతి సంవత్సరం చలికాల ఆరంభంలో కాకుండా జనవరి మాసాంతంలో లేదా ఫిబ్రవరిలో ఈ పొగమంచు కప్పేయడం చూస్తుండేవాళ్లం. కానీ ఈసారి చాలా ముందుగానే ఈ పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తున్నది. పలు గ్రామాలను మంగళవారం ఉదయం



దట్టమైన పొగమంచు కమ్మేసింది. ముందు దారి కూడా కనిపించనంతగా మంచు పొగలు కమ్ముకోవడంతో వాహనదారులు లైట్లు వేసుకొని రాత్రి వేళల్లో వెళ్లినట్టుగా వెళ్లాల్సి వచ్చింది. ఈ వాతావరణం ఒక దశలో మనం కాశ్మీర్‌లో ఉన్నామా అన్నట్టుగా భ్రమింపజేసిందని పలువురు వ్యాఖ్యానించారు. ఆరోజు ఉదయం 9 గంటల వరకు కూడా పొగమంచు వదల్లేదు.

# మృతుడి కుటుంబానికి బియ్యం సాయం



**గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

గూడూరు పట్టణంలోని శివాలయం ప్రాంతంలో నివాసముండే పాండవుల ఉప్పలయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి బియ్యం బస్తాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, అర్రెం వీరస్వామి, పానుగంటి వీరస్వామి, శ్రీనివాసరెడ్డి, మనోజ్, జోగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

**విశ్రాంత ఉపాధ్యాయుడి ఆధ్వర్యంలో...**

మృతుడు పాండవుల మల్లయ్య కుటుంబ సభ్యులను గూడూరుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కూడా పలువురు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం సాయంగా అందజేసారు. కార్యక్రమంలో జోగయ్య, ఒస రమేష్, వెంకన్న, వీరస్వామి, వినయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనే సిపిఐ లక్ష్యం

**కేసముద్రం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

అంతరాలు లేని సమాజ స్థాపనే సిపిఐ లక్ష్యమని ఆ పార్టీ మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శులు చొప్పరి శేఖర్, మంద భాస్కర్‌లు అన్నారు. కేసముద్రంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీరు పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. దేశ



స్వాతంత్ర్యం కొరకు పోరాడిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు. వెట్టిచాకిరి నుండి 3వేల గ్రామాలకు విముక్తి కలిగించి పది లక్షల ఎకరాల భూములను పంచిన ఘనత తమ పార్టీదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సమరశీల ఉద్యమాలకు సిపిఐ పార్టీ ముందు నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఉపేందర్, సాయిచరణ్, శ్రీను, యాకయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

## వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుక



**కేసముద్రం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

మానుకోట మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షుడు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకను కేసముద్రంలో కాంగ్రెస్‌పార్టీ టౌన్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు కేక్ కట్ చేయగా నరేందర్‌రెడ్డి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు రావుల మురళి, బండారు దయాకర్, ఉపసర్పంచ్ వెంకన్న, నాగరాజు, అయుబ్‌ఖాన్, నవాజ్‌అహ్మద్, ప్రవీణ్, సమ్మయ్య గౌడ్, తాజుద్దీన్, రామచందర్, శ్రీహరి, విక్కి తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో దత్త జయంతి

**కేసముద్రం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

దత్త భక్తుల ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో శ్రీదత్త జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దత్త భక్తులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అతిథిగా విచ్చేసిన ఎస్ఐ కృష్ణమూర్తిని దత్త భక్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి రాఘవులు, విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, ఏకాంతం, లింగమూర్తి, శంకర్, విజయ్‌కుమార్, భాస్కర్, వీరన్న, శ్రీను, రాజ్‌కుమార్, యాకన్న, సోమేశ్వర్, రాజవీరు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు చల్ల వెంకట్‌రెడ్డి తల్లి చల్ల వినోద మూడు రోజుల క్రింద మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పలువురు మంగళవారం పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. వినోద చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కన్నబోయిన వెంకన్న, తండ యాకాంబ్రం, ముత్యం రవి, నాగేశ్వర్, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, కొమ్మాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఎల వేతనాల కోసం వినతి

**గూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

వివిధ ప్రభుత్వ శాఖలలోని పోస్టులలో సర్దుబాటు చేసిన విఆర్‌ఎలకు వేతనాల చెల్లింపుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్కకు మంగళవారం వినతిపత్రం అందజేసినట్లు గూడూరు మండలానికి చెందిన పూర్వ విఆర్‌ఎల జెఎసి జిల్లా కన్వీనర్ దారావత్ జుంకీలాల్ తెలిపారు. మంత్రి కొత్తగూడ పర్యటన సందర్భంగా పూర్వ విఆర్‌ఎలు అందరు కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వం విఆర్‌ఎల వ్యవస్థ రద్దు చేసిన తర్వాత విఆర్‌ఎలను అందరిని వివిధ శాఖలలో జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, అటెండర్‌లుగా సర్దుబాటు చేసిందని, వారికి వెంటనే ఐడి కార్డులు జారీ చేసి వేతనాలు ఇప్పించాలని మంత్రిని కోరినట్లు జుంకీలాల్ తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పూర్వ విఆర్‌ఎల జెఎసి ప్రతినిధులు శ్రీనివాస్, సుజాత, సుశీల తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప గుడిలో అన్న ప్రసాద వితరణ

**కేసముద్రం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

కేసముద్రంలోని అయ్యప్ప దేవాలయంలో మంగళవారం పట్టణానికి చెందిన నాగబోయిన సునిత, వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప దీక్షలో ఉన్న భక్తులు ఈ అన్న ప్రసాదాన్ని మధ్యాహ్న భిక్షగా ఆరగించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణపొట్టి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా గురుస్వాములు చంద్రశేఖర్, యాకుబ్‌రెడ్డి, నాగేశ్వరచారి, ఎల్లగౌడ్, సతీష్, సంపత్, సిద్దార్థయాదవ్‌లతో పాటు పలువురు దీక్షా స్వాములు పాల్గొన్నారు.

## రాయితి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గంగారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

వాహనదారుల పెండింగ్ ఛలాన్ల చెల్లింపుపై ప్రభుత్వం ఇస్తున్న రాయితీల సౌకర్యాన్ని మండలంలోని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని గంగారం ఎస్ఐ దిలీప్ కోరారు. ద్విచక్రవాహనాలు, ఆటోలపై ఉన్న పెండింగ్ ఛలానాల చెల్లింపులపై 80 శాతం రాయితీ, ఫోర్ వీలర్స్, హెవీ వాహనాలపై ఉన్న పెండింగ్ ఛలానాల చెల్లింపుపై 60శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించిందని ఎస్ఐ తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని మండలానికి చెందిన వాహనదారులు పెండింగ్ ఛలానాలను క్లియర్ చేసుకోవాలని ఎస్ఐ సూచించారు.

# పలు అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన

వాయిద్యాలతో నృత్యాలతో స్వాగతం పలికారు. ముందుగా గుంజేడు ములసమ్మ దేవస్థానం లో ప్రత్యేపూజలు చేశారు. అనంతరంగా వేలుబెల్లి గ్రామం నుండి చింతగట్టు తండా వరకు, గుంజేడు క్రాసు నుండి చిట్యాల గడ్డ వరకు, గోవింధాపురం గ్రామం నుండి పోగుళ్ళపల్లి వరకు బీటీ రోడ్లను, కొత్తపల్లి నుండి సాధిడ్డిపల్లి గ్రామం వరకు జీపి రోడ్ల ను ప్రారంభించారు. అక్కడి నుండి కొత్తగూడ లోని గంజేడు గ్రామపంచాయితీలోని చిట్యాల బీటి రోడ్డు శంకుస్థాపన మంత్రి సీతక్క చేతుల మాదుగా రిబ్బన్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వేలుబెల్లి సర్పంచ్ వజ్జ వెంటలక్ష్మిసురేందర్, కొత్తపల్లి సర్పంచ్ గుగులోతు రజితసూర్య, గోవిధాపురం సర్పంచ్ ఇర్ప రాజేశ్వర్, ఎంపీపీ బానోత్ విజయరూప్‌సింగ్, జెడ్పీటీసి పుల్సం పుష్పలత శ్రీనివాస్, పీసీసీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, వీరనేని వెంకటేశ్వర్లు, బిట్ల శ్రీను, కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, రాంపూర్ సర్పంచ్ ఈసం స్వామి, కొత్తగూడ ఎంపిటీసిలు హాలవత్ సాలుకీసురేష్, భూర్క పుష్పలత నరేందర్, గుంజేడు సర్పంచ్ అజ్మీరా రజిత రమేష్, గుజేడు ముసలమ్మ దేవస్థానం ఈవో బిక్షమ చారి, పూజారులు తోలెం నర్సయ్య, వెంకటేశ్వర్లు, అనంతారావు, దేవస్థానం అది . కారులు



వెంకన్న, వెంకట్‌రెడ్డి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**అధికారులు అంకిత భావంతో పనిచేయాలి**

మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా ఆధికారులతో మంత్రి సమిక్ష సమావేశం నిర్వహించారు. కొత్తగూడ గంగారం మండలాల అభివృద్ధికి అంకిత భావంతో నాన్యత ప్రమాణలు పాటిస్తూ పనులు చేయాలని లేని పక్షంలో ఎవరిని ఉపేక్షించేది లేదని అంధికారలకు మంత్రి సీతక్క సూచించారు. ఈనెల 28 నుండి ప్రజాపాలనతో గ్రామ గ్రామాన టాం..టాం.. నిర్వహించి జనవరి 6వరకు ప్రతీ రోజు ప్రతి కుటుంబం నుండి వారి సమస్యలపై ధరఖాస్తులు తీసు కోవాలని వాటిని పరిష్కరించే విధంగా ప్రజా పాలన చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ శశాంక మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6 వరకు చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకు వెళ్లేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచి ంచారు.

ముందుగా 1000 లోపు జనాభా గ్రామాలను తీసుకోవాలని ప్రతి కుటుంబానికి ఒక ధర ఖాస్తు అందేలా రోజుకు రెండు గ్రామాలు చోప్పున ప్రతి గ్రామ పంచాయితీ లోనూ సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచిస్తూ ప్రతి పంచాయితీ లోనూ వారం వరకు దరఖాస్తులు తీసు కుంటామని ప్రజలకు తోలియ చెప్పాల న్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కల్లెక్టర్ శశాంక, ఐటీడిఏ పీవో



అంకిత్, ఎస్‌పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, డిఎస్‌పి, సీఐ ఫనీదర్, ఐటీడిఏ ఈఈ హెమలత, ఎంపీపీ బానోత్ విజయ, జెడ్పీటీసి పులష్పత, గంగారం ఎంపీపీ సువర్ణపాక సరోజన, జెడ్పీటీసి రమ, ఏఈ రవి, పంచాయితీ రాజ్ ఏఈ యశ్వంత్, డీఎంహెచ్ఓ అంబరిష్, తహాశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఐసిడీఎస్ సూపర్‌వైజర్లు జ్యోతి, రామలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడారం జాతర ఏర్పాటుపై ఎస్పీ సమీక్షా సమావేశం

**జిల్లా పోలీసులకు జాతర విధుల వర్గీకరణ**

**జాతర విధులు సమర్దవంతంగా నిర్వహించాలి**

**జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం**

*ములుగు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*

ఫిబ్రవరి నెలలో జరిగే మేడారం జాతరను శాంతియుతంగా నిర్వహించేందుకు ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం జాతర ఏర్పాట్లపై వివిధ కమిటీల వారిగా జిల్లా పోలీస్ యంత్రాంగానికి వర్గీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్కింగ్ స్థలాలు ఏర్పాటు, రోడ్డు పనుల పునరుద్ధరణ, కల్వర్టుల పటిష్టత,



బందోబస్తు స్కీం, సెక్షన్‌ల వారీగా బారికేడింగ్, సరిపడా కమ్యూనికేషన్ పరికరాలు, సీసీ టీవీ నిఘా, మెస్ పాయింట్‌లు, కొత్త హోల్డింగ్ ప్రాంతాలను గుర్తించడం, వివిధ విభాగాలతో సమన్వయం, ఆకస్మికంగా ప్రణాళికలు వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, జిల్లా ప్రజా ప్రతి నిధులతో చర్చించి వారి సహకారంతో జాతరలో ఎలాంటి అవాంఛ నీయ సంఘ టనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కాగా అలాగే తెలంగాణ ప్రభుత్వం ఆరు హామీల అమలుపై ఇచ్చిన నిర్దేశాలను జిల్లా పోలీస్ అధికారులకు క్షుణ్ణంగా వివరించడం జరిగిందని, ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో అమలు చేసేందుకు ములుగు జిల్లా పోలీస్ యంత్రాంగం సన్నద్ధంగా ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి అశోక్ కుమార్, ఏఎస్‌పి సిరిశెట్టి సంకీర్త్, అద నపు ఎస్పీ సదానందం, డిఎస్పీ ఎన్. రవీందర్, సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్తజయంతి వేడుకలు

## మహా అన్నదానం

*ఏటూర్‌నాగారం, డిసెంబరన 26, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మార్గశిర పౌర్ణమి దత్త జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు సుదర్శన స్వామి ఆధ్వ ర్యంలో ఉదయం 5. గంటలకు కాకడ హారతి, అనంతరం పంచామృతాలతో అభిషే కాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తు లకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. దత్తాత్రే యుని పూచించడం త్రిమూర్తులను పూజించడమేనని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వమించారు. అనంతరం అయ్యప్ప మాలదారణ స్వాములకు, శివ స్వాములకు, భవానీ స్వాములకు, భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 1500 మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు సత్యం గౌడ్, ఉపాధ్యక్షులు బచ్చు సతీష్, అటిక కృష్ణ, గాడిచర్ల శేఖర్, అటిక సతీష్, గంజి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో దగా పడ్డ రైతన్న

**ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించి కాంగ్రెస్ నాయకులు**

*ఏటూర్‌నాగారం, డిసెంబరన 26, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని పీఏసిఎస్, జిసిసీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు చిటమట రఘు, కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్శించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రైతన్నలు దగా పడ్డారని, ఆరోపించారు. వరి ధాన్యాన్ని తరుగు పేరుతో క్వింటాకు 10 కేజీల చొప్పున ధాన్యం దోపిడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యానికి ఎలాంటి తరుగు లేకుండా వెంట వెంటనే ధాన్యం సరఫరా చేస్తుంటడటంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వివాలాల చిన్న యల్లయ్య, చెన్నూరి బాలరాజు, కాళ్లపల్లి నరేందర్, ఇర్సవడ్ల కిరణ్, బండారు లక్కీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామసభలకు సిద్ధమవుతున్న అధికారులు

**-ఈ నెల 28నుండి వచ్చేనెల 6వరకు వినతుల స్వీకరణ**

**-ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు**

**-ప్రజల వద్దకే పాలన అంటున్న ప్రజాప్రతినిధులు**

*మహబూబాబాద్‌రూరల్, డిసెంబర్26, ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీల పథకాల పేరుతో ప్రజల వద్దకే పాలన అంటూ ఈ నెల 28నుండి వచ్చే నెల 6వరకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ఆ సభల ద్వారా ప్రజలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకునే వినతులను స్వీకరిస్తారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రామ సభల ద్వారా సంక్షేమ పథకాలు అమలు జరుగాలని అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. దానికి అనుకూలంగానే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ సభలు నిర్వహించేందుకు గ్రామాల వారిగా మహబూబాబాద్ మండలంలోని అధికారులను సైతం నియ మించడం జరిగింది. గ్రామాలలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా మీకు కావాల్సి న సంక్షేమ పథకాలను అధికారులకు, ప్రజాప్రతినిధులకు, విన తుల ద్వారా తెలియజేయాలని ఎంపిడివో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 28నుండి వచ్చేనెల 6వరకు నిర్వహించే గ్రామసభలలో ప్రజాప్రతి నిధులు, ఆయా శాఖల అధికారులు, స్థానికసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, స్థానిక ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా పనిచేస్తాం

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**

*తొర్రూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కేరళలో అయ్యప్ప స్వామి భక్తులకు ఇబ్బందులు కలగకుండా కేరళ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కోరారు. మంగళవారం, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో, పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్న సందర్భంగా తొర్రూరు మీదుగా వెళుతూ పట్టణంలోని పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి స్తీనిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో మాట్లాడి తన వంతు సహాకరం అందజేస్తానని చెప్పారు. భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా స్వామి ఆశీస్సు లు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో శబరిమై వెళుతుంటారని కానీ కేరళలో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇక్కడికి వెళ్లి వచ్చినవారు ఎంతో మంది తెలియజేశారని, రానున్న మకర సంక్రాంతి పర్వదినం వరకు అయ్యప్ప భక్తుల సంఖ్య పెరుగుతందని కావున అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మీడియా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. ఆలయ అర్చకులు గీతాచార్యులు యాదగిరి ఆచార్యులు వేణు రఘు మధుశర్మ ఆలయ కమిటీ సభ్యులు గోపురం నాగేశ్వరరావు, నాగేశ్వరావు ప్రసాద్, నాగేశ్వరరావు, నాగేంద్ర చారి, ఇమ్మడి రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రిని పొంగులేటిని మర్యాద పూర్వకంగా మంత్రి, కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

ప్రజా పాలనపై ఉమ్మడి వరంగల్ జిల్లా క లెక్టర్లు, ఇతర ఉననతాధికారులతో సమీక్షా సమావేశానికి మంగళవారం నగరానికి విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి కొండా సురేఖ, వరంగల్ కలెక్టర్ పి. ప్రావీణ్య పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



